నేటి నిజం
తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 23-3-2025 | NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 | సంపుటి :31 | సంచిక:181 | పేజీలు:6 | వెల: రూ.1/-



ఛత్తీస్‌గఢ్ రచయిత

వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ్ అవార్డ్

న్యూఢిల్లీ, మార్చి 22: ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు.హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం.

మీ హయాంలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?

-మీరు అస్తవ్యస్తం చేసిన వ్యవస్థలను మేము గాడిలో పెడుతున్నాం
-మీరు చేసిన అప్పులు తీర్చలేక అవస్థలు పడుతున్నాం
-కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక ఎకరాకు నీళ్లు ఇచ్చారా..
-ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్కరోజైనా నడుచుకున్నారా..
-క్రమశిక్షణ లేనిది మీకా.. మాకా.. ప్రతి ఏటా బడ్జెట్
-బడ్జెట్‌పైచర్చ ముగింపు సందర్భంగా గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన
-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము గాడిలో పెడుతున్నామన్నారు. శుక్రవారం రాత్రి శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ముగింపు సందర్భంగా భట్టి రెండు గంటలపాటు చేసిన ప్రసంగంలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో ప్రధాన ప్రతిపక్షం తరపున హరీష్ రావు లేవనెత్తిన ప్రతి అంశానికి ఆయన సవివరంగా వివరణ ఇస్తూ గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉన్న తేడాను ఎత్తి చూపారు. పదేళ్లలో 16 లక్షల 770 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టి వ్యవస్థలను విధ్వంసం చేసి, ఆర్థిక అరాచకం సృష్టించారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఇటువంటి వాళ్లు బుద్ధి మాంద్యం గురించి వ్యాఖ్యానాలు చేస్తారా? అని మాజీ మంత్రి హరీశ్‌రావుపై భట్టి ధ్వజమెత్తారు. అడ్డగోలుగా బడ్జెట్‌ను పెంచకుండా దుబారా ఖర్చులు తగ్గించామన్నారు. బట్జెట్‌లో చేయగలిగినవే పెట్టామని, చెప్పిందే చేశామని, చేయాల్సినవి ఈ ఏడాదిలోనే చేసి చూపించాన్నారు. వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని భట్టి స్పష్టం చేశారు. మీ హయాంలో మాదిరిగా బడ్జెట్‌లో ప్రతిపాదించిన వాటిని సగానికి పైగా వదిలేయమన్నారు. బిఆర్ఎస్ హయాంలో201415 మొదలుకుని 2023 24 ఆర్థిక సంవత్సరం వరకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వాస్తవంగా ఖర్చు చేసిన లెక్కలతో సహా ఉదహరణలను భట్టి సభ ముందు ఉంచారు. బిఆర్ఎస్ హయాంలో చాలా వరకు బడ్జెట్ ఖర్చుపెట్టలేదని, జిఎస్టి వృద్ధి రేటు 8.4 శాతం ఉంటే తమ హయాంలో 12.3 శాతంగా ఉందని పేర్కొన్నారు. జాతీయ వృద్ధి 11.1 శాతం ఉంటే రాష్ట్ర వృద్ధిని 12.1 శాతానికి తీసుకెళ్లింది తమ హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు. 2015-16లో 15 శాతం నిధులు ఖర్చు చేయలేదని, 2016 -17లో 6 శాతం నిధులు ఖర్చు చేయలేదని వెల్లడించారు. ఇక 2017 18లో 19 శాతం నిధులు ఖర్చు చేయలేదని, అదే విధంగా 2018-19లో 22 శాతం నిధులు ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. 2022- 23, 2023 24లో 20 శాతం నిధులు ఖర్చు చేయలేదని వివరించారు. ఈ అంశాన్ని కాగ్ స్పష్టంగా పేర్కొందని భట్టి సభకు చూపించారు. మీ లాగే బడ్జెట్ ను పెంచుకుంటూ పోతే ప్రస్తుత బడ్జెట్ 4 లక్షల 18 కోట్లు దాటేదన్నారు. గత ప్రభుత్వంలా అడ్డగోలుగా బడ్జెట్ ను పెంచలేదని, 4.7 శాతమే బడ్జెట్ పెంచామని, అందుకే బడ్జెట్‌ను 3.04 లక్షల కోట్లకు కుదించామన్నారు. . అందుకే చేయగలిగినవే బడ్జెట్‌లో పెట్టామని, వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమ ఏడాది మూడు నెలల పాలనలో వచ్చిన ఆదాయం 2లక్షల 80 వేల 603 కోట్లు కాగా అందులో ఉద్యోగుల జీతాలకు రూ. 77 వేల కోట్లు, అప్పులకు 88 వేల కోట్ల వడ్డీలు కట్టామని పేర్కొన్నారు. ఇతరత్రా పథకాలకు లక్షా 34 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మొత్తంగా రూ. 2లక్షల 99వేల414 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మీరు చెప్పుకునే ఘనత ఒక్క కాళేశ్వరం ఒక్కటేనని పేర్కొంటూనే ఆ కాళేశ్వరం ఎట్లుందో మనందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. క్రమశిక్షణ లేకనే అడ్డగోలుగా ఖర్చు చేసింది మీరేనని బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిమాంద్యం మందగించిందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బాష పట్లస్ వద్ధతి మార్చుకోవాలని, మీ మాదిరిగా నోరు జారమని దుయ్యబట్టారు. సిఎం రేవంత్ నాయకత్వంలో యావత్ మంత్రివర్గం కూర్చుని బడ్జెట్ ఆశలపల్లకీలో ఉండకూడదని, ఎవరేమనుకున్నా ప్రజలకు మనం వాస్తవాలు చెప్పాలని, ఆ వాస్తవాలకనుగుణంగా తెలంగాణకు పునాదులు వేద్దామన్నారు. పది సంవత్సరాల వరకు ఇప్పటివరకు ఆ గ్యాప్ ఎంత ఉందనేది అర్థమవుతోందన్నారు. హరీశ్‌రావు 10 సంవత్సరాలు మంత్రిగా చేశారని, కొద్ది రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా చేశారని గుర్తు చేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపించి తెలంగాణ అభివృద్ధి గురించి వీసమెత్తు ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకు విక్రయం జరుగుతూ ఉండేది. ఒక్క ఇసుకలోనే 30 వేల టన్నుల ఇసుక 70 వేల టన్నులకు పెరిగిందన్నారు. రోజుకు కోటిన్నర వచ్చే ఆదాయం నేడు మూడు కోట్లకు పెరిగిందని, సంవత్సరానికి రూ.600 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయామని వెల్లడించారు. ఏడాది మొత్తంగా రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఖజానానికి రావాల్సింది ఎక్కడికి పోయిందో చెప్పాలని కోరారు. ఇసుక మాఫియాని పూర్తిగా కట్టడి చేశామని, రాష్ట్రంలో ఉన్న అన్ని మాఫియాలను కట్టడి చేస్తామని అన్నారు. సహజ వనరులు ప్రతీదీ ఈ రాష్ట్ర ఖజానాకు జమ కావాల్సిందేనని స్పష్టం చేశారు. రుణమాఫీ పేరు మీద అదనంగా రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టాం. రూ.57,946 ఉద్యోగాలు ఇచ్చాం. ఇంటికో ఉద్యోగం అన్నారు. ఇచ్చారా? అని నిలదీశారు. మేమెప్పుడు అడ్డగోలుగా మాట్లాడలేదు. మేము పడ్డ అవమానాలు ఇంకెవరూ పడి ఉండరు. సిఎల్‌పి బృందంగా భద్రాచలం బయల్దేరితే అడవుల్లో అర్ధరాత్రి శాసనసభ్యులను వదిలేసింది మీరు కాదా .. ప్రజాస్వామ్య బద్ధంగా ఒక్కరోజైనా మీరు నడుచుకున్నారా అని ప్రశ్నించారు. వీరు నిర్బంధం గురించి మాట్లాడే నైతిక అర్హత మీకెక్కడిది అని ప్రశ్నించారు. ఇక కృష్ణా జలాల గురించి మాట్లాడారు. శ్రీశైలం, జూరాల మధ్య రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతూ ఉన్నారని, ప్రతిపక్షంలో ఉండి మేం ఆపడానికి ప్రయత్నిస్తే మమ్మల్ని అనాడు అరెస్ట్ చేసిన మీరే ఇప్పుడు కృష్ణా జలాలపై పెడబొబ్బలు పెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నుంచి అక్రమంగా దోచుకువెళుతున్న నీటిని నిలుపుదల చేయడానికి సుప్రీంకోర్టు దాకా వెళ్లి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాంటిది మీరే ఇప్పుడు వాటిపై మాట్లాడుతుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయకపోగా ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడిని బర్తరఫ్ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రజలను ఆశల్లో ఉంచి గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు తన సమాధానం సవివరంగా ఉండడంతో ఇక క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని భట్టి ప్రకటించగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించారు. కాగా శాసనమండలిలో సైతం రిప్లై ఇచ్చిన అనంతరం వాయిదా వేశారు.

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవు

- లోక్‌సభ సీట్లను మరో 25 ఏళ్లు పెంచకూడదు సిఎం రేవంత్ రెడ్డి

చెన్నైమార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. దక్షిణాది రాష్టాలు ఒప్పుకోవని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

డీలిమిటేషన్‌పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. లోక్ సభ సీట్లు పెంచకుండా, రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని అన్నారు. డీలిమిటేషన్ రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుందని పేర్కొన్నారు. లోక్‌సభ సీట్లను మరో 25 ఏళు పెంచకూడదని డిమాండ్ చేశారు.

ఒకవేళ డీలిమిటేషన్ జరిగితే.. యూపి, బీహార్, ఎంపి, రాజస్థాన్.. మిగితా రాష్ట్రాలపై ఆధిపత్యం చలాయిస్తాయని.. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఒప్పుకునేది లేదని రేవంత్ స్పష్టం చేశారు.

రోడ్డు అంటే ఇలా ఉండాలని చూపిస్తాం : బీఆర్ఎస్ కు మంత్రి కోమటిరెడ్డి సవాల్

హైదరాబాద్, మార్చి 22: బీఆర్ఎస్ హయాంలో మాజీ ఆర్అండ్‌బీ శాఖ మంత్రి చేసిన ఘన కార్యం తమకు తెలుసునని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 29 వేల కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయని, పదేళ్లలో ఆరు వేల కిలోమీటర్లు రోడ్లు వేశారని తెలిపారు. పదేళ్లలో రూ. 3900 కోట్లు ఆర్ అండ్ బీకి కేటాయించిగా నాలుగు వేల కోట్లు లోన్స్ తీసుకున్నారని అని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి వస్తే చూపిస్తామన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతుంటే బాధ వేస్తోందన్నారు.

మట్టి.. బీటీ లేకుండా కొత్త రోడ్ల నిర్మాణం

మట్టి, బీటీ, లేకుండా కొత్త రోడ్ల నిర్మాణం ఉంటుందని, వచ్చే డిసెంబర్ నాటికి రోడ్లు అంటే ఇలా ఉండాలని ప్రజలకు అర్థం అయ్యేలా నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు వేస్తే 50శాతం తెలంగాణ కవర్ అవుతుంది. తాము పనిచేస్తామని, బీఆర్ఎస్ నేతల్లాగా మాట్లాడలేమని అన్నారు. పీవీ నరసింహారావు ఫ్లై ఓవర్, ఔటర్ రింగ్ రోడ్డు వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉద్యోగాలు ఇచ్చాం అంటే తామే రెడీ చేశామంటున్నారు. మరి అంతా రెడీ చేసి సర్టిఫికెట్ లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

బంగారు తెలంగాణ అంటూ నాశనం చేశారు

బంగారు తెలంగాణ అని అంతా నాశనం చేశారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పీపీపీ మోడల్ లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు లేవు, హ్యామ్ అనేది ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం చేసి 100 శాతం నిధులు ప్రభుత్వమే చెల్లించే మోడల్ అని వివరించారు. 2008 లోరాజీవ్ రహదారి (శామీర్ పేట్-రామగుండం), మరియు నార్కట్‌పల్లి-అద్దంకి, మేదరమెట్ల రోడ్డును పీపీపీ మోడల్ లో నిర్మించామన్నారు. ప్రస్తుతం హ్యామ్ రోడ్ల నిర్మాణంపై ఆలోచన చేస్తున్నామన్నారు. హ్యామ్ మోడల్ ను 2016 ఎన్‌హెచ్ఏఐ ప్రారంభించిందన్నారు. దీన్ని ఎనిమిది రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2 ఫేజులు పూర్తయి, 3వ ఫేజ్ నడుస్తుందన్నారు. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్, కేరళ కూడా హ్యామ్ ను అమలు చేస్తుందని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జీహెచ్ఎంసీలో రోడ్లు నిర్మించేందుకు సేమ్ హెచ్ఏఎం మోడల్ లాంటి సీఆర్?పీ (కాంప్రహెన్సివ్ రోడ్ మేనేజ్ మెంట్ ప్రోగ్రం) లో రోడ్లను నిర్మించారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8,112 కోట్లతో 10 ఏండ్లలో 6668 కిలోమీటర్ల రోడ్లను మాత్రమే రిపేర్లు చేపట్టగలిగిందన్నారు. దీని కోసం 3945 కోట్లు (స్టేట్ బడ్జెట్ లో) + 4167 కోట్ల రూపాయలు ఆర్‌డీసీ ద్వారా లోన్ తీసుకొని రోడ్లను నిర్మించారు. ఆ లోన్ కూడా తమ ప్రభుత్వమే కడుతుందని చెప్పారు. తాము రూపాయి లోన్ తీసుకోకుండా రోడ్లను నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే నాలుగు వేల కోట్ల రూపాయిల మంజూరీ లు ఇవ్వడం జరిగింది.

మీరు పదేళ్లలో నిర్మించిన రోడ్లను ఏడాదిలోనే చేస్తున్నాం..

మీరు అంటే బీఆర్ఎస్ పదేండ్లలో నిర్మించిన రోడ్లను తాము ఏడాది కాలంలోనే చేస్తున్నామని, సీఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) తీసుకురావడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తాము వచ్చిన తర్వాత రూ.850 కోట్ల ను సీఆర్ఐఎఫ్ కింద తీసుకొచ్చానట్లు చెప్పారు. దీంతో, దీంతో 435 కిలోమీటర్ల రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. మీకు బిల్డింగ్ ల మీద ఉన్న శ్రద్ధ రోడ్ల మీద లేక ప్రస్తుతం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీరు ఎమ్మెల్యేలకు, బిల్డింగులు కట్టడం తప్ప మీరు ప్రజలకు అవసరమైన రోడ్లను మాత్రమే నిర్మించలేదన్నారు. మామా అల్లుడు, కొడుక్కి దేవుడు ఇచ్చిన వరం అటాక్ చేయడమని ఎద్దేవా చేశారు.

రోడ్లు ఉంటేనే ప్రజల ప్రాణాలకు సేఫ్

రోడ్లు మంచిగా ఉంటేనే ప్రజల ప్రాణాలు సేఫ్, కానీ అలాంటి రోడ్ల నిర్మాణాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కోమటిరెడ్డి మండిపడ్డారు. రోడ్ల నిర్మాణాలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. 2017 లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ కు గెజిట్ వచ్చిన గత ప్రభుత్వం నిర్మించలేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కొరకు డిప్యూటీ సీఎం 1525 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పూర్తి చేస్తున్నామన్నారు. ప్రశాంత్ రెడ్డి నల్గొండ కు 200 కోట్ల రూపాయల రోడ్లు ఇచ్చినట్లు చెబుతున్నారని, రూ. 200 కోట్ల రోడ్లు నల్గొండ లో నిర్మాణం చేస్తే ప్రశాంత్ రెడ్డి కి సన్మానం చేస్తా?కొబ్బరి కాయ కొడ్తా అని అన్నారు. ఆనాడు, ప్రశ్నించినందుకు.. హౌజ్ లకెళ్లి తనను, సంపత్ ని డిస్ క్వాలిఫై చేశారని గుర్తు చేశారు.

దండం పెడతా.. అబద్దాలు ఆడొద్దు

దండం పెడ్తా .. అబద్దాలు ఆడొద్దని, ఒకవేళ లెక్కలు ఉంటే చెప్పాలని కోమటిరెడ్డి అన్నారు. హ్యామ్ లో యేడాదికి రెండు లేదా మూడు ఫేజ్ లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ.. పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. స్టేట్ లో వరెస్టు రోడ్స్ అంటే అది గత ప్రభుత్వ హాయంలోనే ఉన్న రోడ్లు అని విమర్శించారు. యాదగిరి గుట్ట కట్టినా అంటారు.. రూ. 340 కోట్లు బకాయిలు ఉన్నాయని, రోజు వచ్చి బకాయి పైసల్ తనను అడుగుతున్నారన్నారు. 15 నెలల్లో 15 బ్రిడ్జిలు, 2వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేశామని చెప్పారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఫోర్ క్లోజ్ చేస్తే పనులు ఆలస్యం అయితయని గడ్కరీ ని రిక్వెస్ట్ చేశా.. అనేక కష్టాలు పడ్డా.. ఇవ్వాల పనులు ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. తాను ఒక పార్లమెంట్ సభ్యుడి గా తనకున్న పరిచయం తో పనులు చేయించానని చెప్పారు. ప్రశాంత్ రెడ్డి పనులు సెక్రెటరియేట్ కట్టాలి, ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ లో చండీ యాగాలు ,యోగాలు యజ్ఞనాలు చెయ్యాల్నయే..

ప్రభుత్వానికి క్లారిటీ లేదు : హరీశ్‌రావు

సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు బాధ్యతగా ఇవ్వాలని, ప్రభుత్వానికి క్లారిటీ లేదని, కొత్త ప్రతిపాదనలు లేవని మంత్రి అంటున్నారని, అలాంటప్పుడు బడ్జెట్ పుస్తకంలో మాత్రం కొత్త ప్రతిపాదన ప్రస్తావన ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 60 శాతం ప్రభుత్వమని భట్టి విక్రమార్క అంటే.. ప్రైవేట్ అని మంత్రి కోమటిరెడ్డి అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ పక్షం చూడకుండా అన్ని మండలాలకు డబల్ రోడ్డులు వేశామన్నారు.

సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్..

మంత్రి కోమటిరెడ్డి సమాధానాన్ని నిరసిస్తూ సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా.. ఇతర విషయాలు ప్రస్తావించారని బీఆర్ఎస్ సభ్యులు మండిపడ్డారు. బీఆర్ఎఎస్ హయాంలో చేసిన రోడ్ల గణాంకాలు స్పీకర్ సమక్షంలో పెట్టాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. స్పీకర్ సమక్షంలో పెట్టాలని డిమాండ్ చేసినా స్పందించలేదని బీఆర్ఎస్ వాకౌట్ చేసింది.

రోడ్లు వేయలేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు : ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 22: రోడ్లు వేయలేదని తమ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ?. మంత్రి కోమటిరెడ్డి నియోజకవర్గంలోనే 200 కోట్లకు పైచిలుకు నిధులతో రోడ్లు వేసినట్లు చెప్పారు. ఉప్పల్ ఫ్లైఓవర్ కేంద్రం పరిధిలో ఉందని, అప్పుడు పనులు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటిందని, ఏమైనా పనులు జరిగాయా.. అని ప్రశ్నించారు. తన క్యారెక్టర్ అశాశినేషన్ చేయకండని అన్నారు.

పదేళ్లలో ఎనిమిది వేల కిలోమీటర్ల రోడ్లు వేశాం..

పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో డబుల్ రోడ్లు 8000 కిలోమీటర్లు వేశామని ప్రశాంత్ రెడ్డి అన్నారు. నాలుగు లైన్ల రోడ్లు 600 కిలోమీటర్లు వేశామన్నారు. 17వేల కిలో మీటర్లకు రూ.23వేల కోట్లు ఖర్చు అవుతాయని, అయితే మొత్తం ఖర్చులో 40శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. ప్రైవేట్ పెట్టుబడులతో కొత్త రోడ్లు వేస్తామని సర్కార్ అంటుందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు అంటే ఎవరు.. ఎవరి ఆధ్వర్యంలో రోడ్లు వేస్తారని ప్రశ్నించారు. . ఇప్పటికీ ఏడాదిన్నర కాలం పూర్తయిందని, మూడున్నర సంవత్సరాలలో 17 వేల కిలో మీటర్లు ఎలా వేస్తారు? అని ప్రశ్నించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మంత్రి సీతక్క

హైదరాబాద్, మార్చి 22: యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనితెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సైదాబాద్ జైలు గార్డెన్ ఆవరణలోని తెలంగాణ జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం పైఅంతస్తులో తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఫర్ ఉమెన్ చిల్డ్రన్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల బాలలకు తెలంగాణ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్‌ను శనివారం ఆమె ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి సరిగా జువైనల్‌లో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ మహమారి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి నివారణ చర్యలు తీసుకునేందుకు సెంటర్ ను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ క్రాంతి వెస్లి, తెలంగాణ డిపార్ట్మెంట్ ఫర్ ఉమెన్, చైల్డ్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ డైరెక్టర్ శైలజ, జువైనల్ హోం డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ చారువాక, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి, పర్యవేక్షణ అధికారులు నవీన్ కుమార్, అఫ్జల్, జ్వాల తదితరులు పాల్గొన్నారు.



నేటి కందం- నేటికి అందం

ముప్వురు భక్తాగ్రేసరు
లువ్వెత్తున నెగసి పడుచు యుప్పెన లగుచున్
పువ్వులవలె ప్రాణములను
నవ్వుచు నర్పించినారు నవభారతికై

(23-3-1931 సుఖదేవ్ రాజ్ గురు భగత్ సింగ్ ఉరితీయ బడిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

తాత్కాలిక వలసదారులపై అమెరికా కఠిన చర్యలు

-5 లక్షల మందికిపైగా వలసదారులకు తాత్కాలిక నివాస హోదాను రద్దు

న్యూ డిల్లీ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారత్ సహా పలు దేశాలకు చెందిన వారిని స్వదేశాలకు తరిమేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. తాత్కాలిక వలసదారులపై కఠిన చర్యలు చేపట్టింది. అమెరికా వ్యాప్తంగా 5 లక్షల మందికిపైగా వలసదారులకు తాత్కాలిక నివాస హోదాను రద్దు చేసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ సంచలన ప్రకటన చేసింది. క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనెజువెలా దేశాలకు చెందిన 5,32,000 మంది వలసదారులకు చట్టపరమైన రక్షణను రద్దు చేస్తున్నట్లు హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం వెల్లడించింది.

బ్రిటీష్ పాలకుల గుండెల్లో పిడుగులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు !

(23 మార్చి "భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు అమరత్వం పొందిన దినం" సందర్భంగా)

ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, అందరికీ వందనాలు. 1858 నుంచి 1947 వరకు బ్రిటీష్ వన్య పాలకుల పాలనలో ఎందరో మహానుభావులు స్వేచ్ఛ కోసం పిడికిలి బిగించి పోరాడి తుదకు ప్రాణాలు సహితం అర్పించారు. భరతమాత దాస్య శృంఖలాలను ఛేదించి స్వేచ్ఛను సమకూర్చే మహాయజ్ఞంలో ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశ భక్తులు ఎందరో. అలాంటి అమరుల జాబితాలో మహాత్మాగాంధీతో మొదలు అసంఖ్యాక యోధులు ఎనలేని పోరాట పటిమ ప్రదర్శించి తెల్ల తోలు పాలకుల గుణడెల్లో గుబులు పుట్టించారు. ఆ జాబితాలో అమరులైన ప్రముఖులుగా భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు యువ త్రయం ముందు వరుసలో ఉంటారు.

ఎందరో అమరులు – అందరికీ వందనాలు:

23 మార్చి 1931న అపర దేశ భక్తులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు త్రయం దేశ సేవలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను ఉరికంబం ఎక్కించిన రోజుగా దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చెరగని ముద్రను వేసింది. 23 మార్చి షహీదా దివస్ లేదా అమరుల దినంతో పాటు ఇతర భరతమాత ముద్దు బిడ్డలు ప్రాణాలర్పించిన 30 జనవరిని మహాత్మాగాంధి వర్ధంతి, మే 19న అస్సాం అమరవీరుల దినం, 13 జూలైన కాశ్మీర్ అమరవీరుల దినం, 21 అక్టోబర్‌న పోలీస్ అమరవీరుల దినం, 17 నవంబర్‌న ఒరిస్సాలో లాలా లజపతిరాయి రాయ్ వర్ధంతి, 19 నవంబర్‌న ఝాన్సీ లక్ష్మీభాయ్ జన్మదినం, 24 నవంబర్‌న సిక్కు గురు తేగ్ బహదూర్ వర్ధంతి లాంటి పలు అమరవీరుల జ్ఞాపకార్థ కార్యక్రమాలు నిర్వహించడం భారత దేశవ్యాప్తంగా జరుగుతున్నది.

దేశ సేవలో అమరత్వం పొందిన యోధులు:

దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్న యువకులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్ తాపర్, శివరామ్ రాజ్‌గురు త్రయం "హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులుగా స్వాతంత్ర్య ఉద్యమ కెరటాల వలె ఎగిసిపడి బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ యువ విప్లవ జ్యోతులుగా వెలుగొందారు. లాలా లజపతిరాయి మరణానికి స్పందనగా నాటి బ్రిటీష్ అధికారి జె పి సార్స్‌ను చంపారనే అభియోగాల మీద ఈ ముగ్గురు యువకులను అరెస్టు చేసి "లాహోర్ కాన్‌స్పరసీ కేసు"ను కొనసాగించిన బ్రిటీష్ వలస పాలకులు ఈ యువ త్రయానికి ఉరి శిక్ష విధించడం జరిగింది. అంతర్జాతీయ పౌర సమాజం క్షమాభిక్ష పెట్టాలని వేడుకున్నప్పటికీ కక్ష పూరితంగా వలస పాలకులు 23 మార్చి 1931న ఈ ముగ్గురిని ఉరి తీయడం జరిగింది. భగత్ సింగ్ త్రయం 08 ఏప్రిల్ 1929న ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబులు విసరడంతో కేసును నమోదు చేసి లాహోర్ జైల్‌లో ఉరి శిక్ష అమలు చేసారు. దేశవాసుల అశ్రునయనాల మధ్య వారి పార్థివ దేహాలను సుత్లజ్ నదీ తీరాన దహన సంస్కారాలునచేయడం జరిగింది. ఈ ముగ్గురు అగ్గి రవ్వలు చూపిన తెగువ, దేశభక్తి, అంకితభావం, త్యాగగుణం, ధైర్య సాహసాలు నేటి భారతీయ యువతకు దారి దీపాలుగా నిలుస్తున్నాయి. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారు అందించిన స్వాతంత్ర్యాన్ని భాద్యతాయుతంగా అనుభవిస్తూ దేశ అభ్యున్నతికి సమిధలుగా మారాలని కోరుకుందాం.

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ 23 మార్చిన వారి చిత్రపటాలకు నివాళులు అర్పించడం, విద్యాలయాల్లో అవగాహనలు, ప్రజలను చైతన్యపరచడం, దేశభక్తి కేంద్రంగా ర్యాలీలు నిర్వహించడం, వారి జీవిత చరిత్రకు సంబంధించిన సినిమాల ప్రదర్శనలు, రక్తదాన శిబిరాలు, క్యాండిల్ లైట్ ర్యాలీలు, కవితా పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహించి వారి రుణం తీర్చుకుందాం. మహానుభావుల త్యాగాలకు ప్రతిఫలం ఈ స్వతంత్రం, మన కర్తవ్యాలను నిర్వహిద్దాం. స్వేచ్ఛ ఉచితంగా రాలేదు, ప్రాణ త్యాగం చేసిన వారికి సదా రుణపడి ఉందాం. అమరవీరులా ఎన్నడు మన హృదయాల్లో జీవించే ఉంటారు. నేటి యువభారతానికి ఉజ్వల యువ కెరటాలైన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు త్రయానికి ఘన నివాళులు అర్పిద్దాం.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

దేశంలో ఒక బిలియన్ టన్నుల మార్కును దాటిన బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 22:2024–25 ఆర్థిక సంవత్సరంలో మార్చి 20 నాటికి వంద కోట్ల టన్నుల ఉత్పత్తిని చేరుకోవడం ద్వారా బొగ్గు ఉత్పత్తిలో భారత్ ముఖ్యమైన మైలు రాయిని చేరుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా పదకొండు రోజులు మిగిలి ఉండగానే గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన 997.83 మిలియన్ టన్ను (ఎంటీ)ల బొగ్గు ఉత్పత్తిని అధిగమిoచింది.

ఈ విజయం ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను, సంపూర్ణ ఆర్థిక వృద్ధిని నడిపించడంలో దేశం సాధించిన గణనీయమైన పురోగతిని తెలియజేస్తుంది.

ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థ (పీఎస్‌యూ)లు, ప్రైవేటు సంస్థలు, 350 బొగ్గు గనుల్లో పనిచేస్తున్న సుమారు 5 లక్షల మంది గని కార్మికుల నిరంతరాయమైన కృషి ద్వారానే బొగ్గు రంగం ఈ విజయాన్ని సాధించింది. వారు ఎన్నో సవాళ్లను తమ అచంచలమైన అంకితభావంతో ఎదుర్కొని ఈ చారిత్రక మైలు రాయిని సాధించడంలో కీలకపాత్ర పోషించారు.

దాదాపు 55 శాతం బొగ్గు వినియోగంపైనే దేశ ఇంధన రంగం ఆధారపడి ఉంది. అలాగే దేశంలో 74 శాతం విద్యుదుత్పత్తి బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల ద్వారానే ఉత్పత్తి అవుతోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో, ఇంధన భద్రతను పెంపొందించడంలో బొగ్గుకున్న కీలకమైన ప్రాధాన్యాన్ని ఇవి తెలియజేస్తున్నాయి.

ప్రభుత్వం చేపడుతున్న వ్యూహాత్మక సంస్కరణలు, విధానాలను రికార్డు స్థాయిలో చేసిన బొగ్గు ఉత్పత్తిని ప్రతిబింబిస్తుంది. గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టానికి చేసిన సవరణలు, వాణిజ్య వేలం ద్వారా బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు కేటాయించడం, తదితర చర్యలు దేశీయ బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలకు మార్గం సుగమం చేసింది. అలాగే దిగుమతులు తగ్గి విదేశీ మారక నిల్వల పొదుపునకు దోహదపడ్డాయి. గత ఆర్థిక సంవత్సంరంతో పోలిస్తే 2024 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు బొగ్గు దిగుమతి 8.4 శాతం మేర తగ్గి 5.43 బిలియన్ డాలర్ల (రూ. 42,315.7 కోట్లు) మేర విదేశీ మారక నిల్వలు ఆదా అయ్యాయి.

ఈ విజయం 'ఆత్మనిర్భర భారత్' సాధించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనకు అనుగుణంగా ఉంది. సుస్థిరాభివృద్ధికి హామీ ఇస్తూనే ఇంధన రంగంలో స్వావలంబన సాధించేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ చేపడుతున్న ప్రయత్నాలను ఈ విజయం తెలియజేస్తుంది.

ఈ విజయం బొగ్గు ఉత్పత్తికి సంబంధించినది మాత్రమే కాదు. దీర్ఘకాలిక ఇంధన భద్రతకు హామీ ఇస్తూ, సంపూర్ణాభివృద్ధి సాధించేలా దేశాన్ని ముందుకు నడిపే దిశగా వేసిన కీలకమైన ముందడుగు. అధునాతన మైనింగ్ పద్ధతులు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, సుస్థిర విధానాలను ప్రోత్సహించడం ద్వారా భారత ఇంధన మౌలిక వసతులను బలోపేతం చేయడం, ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో బొగ్గు రంగం కీలకపాత్ర పోషిస్తోంది.

వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా ఉన్న ఈ విజయం.. ఇంధన రంగంలో భారత్‌ను స్వయం సమృద్ధి సాధించేలా చేస్తుంది. వ్యూహాత్మక సంస్కరణలు, సాంకేతిక పురోగతులు, బాధ్యతాయుతంగా వనరుల నిర్వహణపై దృష్టి సారించడం ద్వారా ఆత్మనిర్భర భారత్ వైపు దేశం ప్రయాణిస్తోంది. భవిష్యత్ తరాలకు స్వావలంబన సాధించిన, ఇంధన భద్రత కలిగిన భవిష్యత్తును రూపొందించడంలో దేశం కనబరుస్తున్న అంచంచలమైన అంకితభావానికి ఈ విజయం నిదర్శనం.

ఆర్ఐఎన్ఎల్ పునరుద్ధరణ ప్రణాళికకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 22:రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) కార్యకలాపాలను కొనసాగించడానికి, ఆ సంస్థను మనుగడలో ఉంచడానికి ఆర్ఐఎన్ఎల్‌లో ఈక్విటీ/ ప్రిఫరెన్షియల్ మూలధనం రూపాల్లో రూ.11,440 కోట్లను పెట్టుబడి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కంపెనీ కూడా నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి సాంకేతిక, ఆర్థిక పనితీరును మెరుగుపరచడం, సామర్థ్యాన్ని మెరుగైన రీతులలో ఉపయోగించుకోవడం, స్థిర వ్యయాలను క్రమబద్ధీకరించడం వంటి చర్యలపై దృష్టిని కేంద్రీకరించింది. ఇది 2017 సంవత్సరంలో రూపొందించిన జాతీయ ఉక్కు విధానం లక్ష్యాలకు అనుగుణంగా ఉంది.

ఈ సమాచారాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ రాజ్య సభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

రాబోయే రోజులలో అధికారం మనదే - కెసిఆర్

హైదరాబాద్, మార్చి 22:రాబోయే రోజుల్లో అధికారం మనదే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు.. ఎవరితో పొత్తు లేకుండానే స్వంత మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఎర్రవల్లిలోని తనను కలిసేందుకు వచ్చిన బిఆర్ఎస్ నేతలతో, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ, తాము అధికారంలో ఉన్న పదేళ్లు తెలంగాణలో ఒక్క సమస్య కూడా లేకుండా చూశామని పేర్కొన్నారు.. ఇప్పుడు తెలంగాణాలో అన్ని సమస్యలేనని అన్నారు.. ఇప్పుడు తెలంగాణ సిరిసంపదలు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. తెలంగాణ హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ నని అన్నారు..

ఎవరికీ ఏదీ శాశ్వతం కాదని, ఈ నేల ఎవరికీ శాశ్వతం కాదని గుర్తించాలని అన్నారు కెసిఆర్. ఏపిలో చంద్రబాబు కూటమి పొత్తు లేకుంటే ఓడిపోయే వారని అభిప్రాయపడ్డారు.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామిని కూడా సరిగా నెరవేర్చలేకపోయిందని కెసిఆర్ విమర్శించారు.. అన్ని వర్గాల ప్రజలు రేవంత్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఈసారి తాము ఎవరితో పొత్తు లేకుండానే ఘన విజయం సాధిస్తామని చెప్పారు. బెల్లం ఉన్న చోటికే ఈగలు వస్తాయన్నారు..

భారతదేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది

– ఆవుల అశోక్ మాజీ పిడిఎస్యూ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు

ఖమ్మం, మార్చి 22: (నేటినిజం ప్రతినిధి): భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడును దేశం కోల్పోయిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిడిఎస్యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్ అన్నారు. పిడిఎస్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో శనివారం ఖమ్మం పట్టణంలో పులిపాటి ప్రసాద్ కాలేజీ నందు పిడిఎస్యూ, పివైయల్ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్యూ ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి పృథ్వి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు, ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పిడిఎస్యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, పిఓబ్లూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, పీడీఎస్యూ, పివైయల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు వంగూరి వెంకటేష్, తేలు రాకేష్ లు మాట్లాడుతూ...సామ్రాజ్య వాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజంతో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీవడని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యావ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు రవీందర్, పిడిఎస్యూ డివిజన్ నాయకులు సందీప్, వెంకటేష్, మాల్సూర్, అఖిల, స్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధి హామీ పథకంతో సగటు బతుకులో వెలుగులు - పవన్ కళ్యాణ్

అమరావతి, మార్చి 22: జాతీయ ఉపాధి హామీ పథకం సగటు బతుకు తెరువులేక ఇబ్బంది పడుతున్న కూలీల కోసం ప్రవేశపెట్టిన పథకం. అలాంటి పథకాన్ని దుర్వినియోగం చేసి గత ప్రభుత్వంలో ఇది రాజకీయ ఉపాధి హామీ పథకం అయిపోయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంటల (ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఈపథకంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.930కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 1.55 లక్షల సేద్యపు నీటికుంటలకు శంకుస్థాపన చేశారు. ఓర్వకల్లు మండలం, పూడిచర్లలో రైతు సూర రాజన్నకు చెందిన 1.30 ఎకరాల వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేయనున్న సేద్యపు కుంటకు భూమిపూజ చేశారు. ఉపాధి కూలీలతో కలసి స్వయంగా గడ్డపార పట్టి గుంత తవ్వి సేద్యపు గుంత పనులు ప్రారంభించారు. అనంతరం పూడిచర్ల గ్రామంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ? ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగు పరిచిందన్నారు. ప్రస్తుతం ఈ పథకం కింద మన రాష్ట్రంలో 57.92 లక్షల కుటుంబాలకు చెందిన 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు తమ సొంత గ్రామాల్లో పనులు కల్పించామన్నారు. ఇప్పటి వరకు రూ.23.52 కోట్ల పనులను అందించి 4.20 లక్షల కుటుంబాలకు వందరోజులు పనిచేసే అవకాశం కల్పించామన్నారు.

ఈపథకం కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేసి అందులో రూ.69 కోట్లు కూలీల కష్టానికి వేతనం అందించామన్నారు. రూ.358 కోట్లు మెటీరియల్ కోసం ఆర్థిక స్థిరత్వం కల్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4,276 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించారు. కానీ తమ ప్రభుత్వంలో గ్రామీణ రహదారి గ్రూపులో 4వేల కోట్లతో నాలుగువేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించగలిగామన్నారు. ఇందుకు రూ .1600కోట్లు ఖర్చు చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జాతీయ ఉపాధి హామీ పథకం కావచ్చు, పంచాయతీరాజ్ వ్యవస్థ కావచ్చు, పటిష్టం చేయడానికి ఆయన నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వంలో పల్లె పండుగ కానీ, ఇతర కార్యక్రమాలు విజయవంతం కావటానికి బలమైన ముఖ్యమంత్రి, అనుభవం ఉన్న వ్యక్తి కావడమే కారణమన్నారు. ఆయన నాయకత్వంలో తాను కూడా నేర్చుకుంటున్నట్లు చెప్పారు. కర్నూలు జిల్లాలో 119 కిలోమీటర్ల సీసీ రోడ్లలో రూ.75కోట్లతో 117 కిలోమీటర్లు వేయగలిగామన్నారు. ఈ సందర్భంగా కర్నూలు కలెక్టర్ ను డిప్యూటీ సీఎం అభినందించారు. కర్నూలు కలెక్టర్ ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో అందరూ ముందుకు వెళ్లాలన్నారు.

ఈ పథకంతో రాయలసీమకు లాభం

మే నెలాఖరులోగా నీటి గుంతల పనులు పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. వీటి వల్ల వర్షాకాలంలో ఒక టీఎంసీ నీటిని నిలువకు అవకాశం ఉంటుందన్నారు. ప్రాజెక్టులు వచ్చే వరకు ఈ పథకం రాయలసీమ ప్రాంతానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఒకప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా రైతులు నీరు నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాలను పెంచుకోవడంతో పాటు, పంట పొలాలకు నిరంతరంగా నీటిని అందించాయన్నారు. వీటి కింద అరటి, నిమ్మ, దానిమ్మ, జామ, కరివేపాకు లాంటి మొక్కలు పెంచితే రైతులకి ఆదాయం కూడా కలుగుతుందన్నారు. దీర్ఘకాలిక ఆదాయం నీటిలో కూడా చాపలు పెంచుకోవచ్చన్నారు. బాతుల పెంపకానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాయలసీమ నీటి కోసం పోరాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే తనకు అభిమానమన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యురాలు భైరెడ్డి శబరి, పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు శాసన సభ్యులు గిత్తా జయసూర్య, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతదేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది
– ఆవుల అశోక్ మాజీ పిడిఎస్యూ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు
ఖమ్మం, మార్చి 22: (నేటినిజం ప్రతినిధి): భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడును దేశం కోల్పోయిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిడిఎస్యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్ అన్నారు. పిడిఎస్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో శనివారం ఖమ్మం పట్టణంలో పులిపాటి ప్రసాద్ కాలేజీ నందు పిడిఎస్యూ, పివైయల్ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్యూ ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి పృథ్వి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు, ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పిడిఎస్యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, పిఓబ్లూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, పీడీఎస్యూ, పివైయల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు వంగూరి వెంకటేష్, తేలు రాకేష్ లు మాట్లాడుతూ...సామ్రాజ్య వాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజంతో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీవడని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యావ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు రవీందర్, పిడిఎస్యూ డివిజన్ నాయకులు సందీప్, వెంకటేష్, మాల్సూర్, అఖిల, స్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ..

అమరావతి, మార్చి 22: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాలకు నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.. సమగ్ర శిక్షా ఎస్పీడీ శ్రీనివాసరావు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి సందేహాలను 70751-59996, 70750-39990 నెంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చన్నారు.ఏపీలో 352 కేజీబీవీలు ఉండగా.. వాటిలో ప్రస్తుతం ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇటీవలే విడుదలైంది. దీనికి సంబంధించి తాజాగా దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. కేజీబీవీ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 11 చివరి తేదీ అని ఎస్పీడీ తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద (బీపీఎల్ పరిధిలోని) బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ వద్దే వద్దు- ప్రధాని మోదీకి జగన్ లేఖ

అమరావతి, మార్చి 22:డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు.

ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కారణంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు.

పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

మద్యం మత్తులో ఉన్న భర్తను చంపిన భార్యకు రిమాండ్

మహబూబ్‌నగర్, మార్చి 22:మరికల్ సర్కిల్ నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకల గ్రామానికి చెందిన అంజన్న(41)ను అతని భార్య రంగమ్మ ఈ నెల 20న మెడకు తాడు చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్టు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇవాళ మరికల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నారాయణపేట నూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడని.. అంజన్న, రంగమ్మ మధ్య తరచూ కుటుంబ ఘర్షణలు ఉన్నాయని అన్నారు.

వారం రోజుల క్రితం అంజన్న తనకు గల ఐదు ఎకరాల పొలాన్ని తన దాయాదులకు రిజిస్ట్రేషన్ చేసి రెండు లక్షల రూపాయలు తీసుకున్నట్లు భార్య రంగమ్మకు తెలిసింది. దీంతో ఎలాగైనా తన భర్తను హతమార్చాలని ఈ నెల 20న మద్యం మత్తులో ఉన్న అంజన్న గొంతుకు తాడు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు సీఐ తెలిపారు.

మర్నాడు ఉదయం అంజన్ననే ఉరి వేసుకొని చనిపోయినట్లు రంగమ్మ పోలీసులకు తెలిపిందని, అయితే అనుమానం వచ్చిన మృతుని అక్క పద్మమ్మ రంగమ్మనే హత్య చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తనదైన శైలిలో విచారించగా అంజన్నను హత్య చేసినట్టు రంగమ్మ ఒప్పుకోవడం జరిగిందని సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. రంగమ్మను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

జగన్ పై నారా లోకేష్ మండిపాటు ..విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారంటూ ఆగ్రహం

-విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారంటూ ఆగ్రహం
-మీ పాలనలో రూ.4271 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు
-ఆ బాకీలు తీర్చాల్సిన బాధ్యత మాపై నెట్టారు
-ఇప్పటికే మేం రూ.1388 కోట్లు చెల్లించాం..
-మిగిలిన మొత్తాన్ని విడుదల వారీగా చెల్లిస్తాం
-రాజకీయాలు వేరు.. ప్రభుత్వం వేరని ఎప్పుడు తెలుసుకుంటారు జగన్..

అమరావతి, మార్చి 22: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎన్ జగన్ మోహన్ రెడ్డిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ పాలనలో అంతా విధ్వంసానికి పాల్పడ్డారన్నారు. మీ బకాయిలు మేమెందుకు చెల్లించాలనే విధంగా వైసీపీ పాలన సాగిందాన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను రూ.600 కోట్లు విడుదల చేసిన సందర్భంగా లోకేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా జగన్ పాలనను నేడు ఎండగట్టారు.. అన్ని అభివృద్ధి పనులను నిలిపివేశారని, విధ్వంసాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం ప్రవరించిన విధంగా తాము ప్రవర్తించడం లేదన్నారు. గత ప్రభుత్వం వదిలిపెట్టి పోయిన బకాయిలను విడతల వారీగా చెల్లిస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వం శాశ్వతం.. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం అని ఇప్పటికైనా తెలుసుకోండి జగన్ రెడ్డి అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రభుత్వం మారినా.. అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య న్యాయాన్ని మీ విధ్వంసపాలనతో బ్రేక్ చేశారు.. 2019లో అధికారంలోకి వచ్చిన మీరు గత ప్రభుత్వ బకాయిలు మేమెందుకు చెల్లించాలి అంటూ మొండికేశారు.. టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలిపేశారు.. మరికొన్ని ధ్వంసం చేశారు.. ఈ నిరంకుశ మనస్తత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం.. మేము అధికారంలోకి వచ్చామని మంత్రి పేర్కొన్నారు.

ఇక, మా విద్యాశాఖలో మీరు పెట్టి వెళ్లిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.4271 కోట్లు.. ఇవి విడతల వారీ చెల్లిస్తామని మాట ఇచ్చాను.. ఇప్పటికే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేసిన మా ప్రభుత్వం తాజాగా రూ.600 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అయితే, త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, మీరు పెట్టిన బకాయిలు ఆర్థిక భారంగా మారినా, చివరి రూపాయి వరకూ బకాయిలు చెల్లించడం, విద్యార్థులు, తల్లిదండ్రులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయడమే మా బాధ్యతగా భావిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.

రోమ్‌లో ముగిసిన 13వ ఎడిషన్ ఇండియా-ఇటలీ మిలిటరీ కోఆపరేషన్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 22:భారత్-ఇటలీ మిలిటరీ కోఆపరేషన్ గ్రూప్ (ఓఅఉ) సమావేశం యొక్క 13వ ఎడిషన్ 2025 మార్చి 20-21 వరకు ఇటలీలోని రోమ్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హెడ్ క్వార్టర్స్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ నుండి డిప్యూటీ అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఎఅఆ (ం) మరియు ఇటలీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇటాలియన్ డిఫెన్స్ జనరల్ స్టాఫ్ యొక్క వ్యూహాత్మక దిశ మరియు సైనిక సహకార విభాగం డిప్యూటీ హెడ్ సహ-అధ్యక్షత వహించారు.

ద్వైపాక్షిక సైనిక ఆధారిత సహకార పరిధిని విస్తరించడానికి కొత్త మార్గాలను గుర్తించడంపై చర్చలు దృష్టి సారించాయి. మెరుగైన మార్పిడి కార్యక్రమాలు, సామర్థ్య అభివృద్ధి ప్రయత్నాలు మరియు భారత మరియు ఇటాలియన్ సాయుధ దళాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం కీలకమైన ఎజెండాలో ఉన్నాయి. సమావేశంలో కొనసాగుతున్న రక్షణ ఒప్పందాలు, వాటి పురోగతిని అంచనా వేయడం మరియు భవిష్యత్ పరస్పర చర్యలను ఆప్టిమైజ్ చేయడానికి మార్గాలను అన్వేషించడం కూడా సమీక్షించబడ్డాయి.రెండు దేశాల సాయుధ దళాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొం దించడానికి, బలమైన సైనిక-నుండి-సైనిక నిశ్చితార్థాలు మరియు వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించడానికి ఓఅఉ ఒక కీలకమైన సంస్థాగత యంత్రాంగంగా పనిచేస్తుంది.

మంత్రి ఫరూక్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ

హైదరాబాద్, మార్చి 22: ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎమ్‌డీ ఫరూక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లో శనివారం సీఎం చంద్రబాబు ఫరూక్ ఇంటికెళ్లారు. ఇటీవల ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఫరూక్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఉన్నారు.

అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు

-విద్యాశాఖనే మూసివేస్తూ ఉత్తర్వులపై సంతకం

వాషింగ్టన్ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని ట్రంప్.. గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే ఆ శాఖలో భారీగా ఉద్యోగులను తొలగించారు. ఇప్పుడు విద్యాశాఖనే మూసివేస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. గురువారం వైట్‌హౌస్ (చిష్టతిబివ ఊనీబీబవ)లో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకాలు చేశారు. దీన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటించారు. ఈ శాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు విద్యాశాఖ అధికారులను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, విద్యార్థుల ఫీజుల రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై డెమోక్రాట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డాలర్‌తో పోలిస్తే బలపడిన భారత రూపాయి విలువ

న్యూ డిల్లీ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత ఆర్థిక వ్యవస్థకు గుడ్ న్యూస్ వచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే గత రెండు సంవత్సరాల తర్వాత అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి తాజాగా బలపడింది. 2025 మార్చి నెలలో బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం, రూపాయి 86.37 వద్ద ముగిసిన తర్వాత, 39 పైసల పెరుగుదలతో 85.98 వద్ద ముగిసింది. వరుసగా ఎనిమిది రోజుల పాటు రూపాయి లాభపడుతూ, ఈ వారం ఉత్తమ స్థాయి లాభాలను నమోదు చేయడం విశేషం.జనవరి 2023 తర్వాత రూపాయి ఈ వారపు లాభాల్లో అత్యుత్తమంగా నమోదైంది. డాలర్ ఇండెక్స్ పతనం నేపథ్యంలో మార్చిలో ఇప్పటివరకు రూపాయి 1.78 శాతం పెరిగింది. అయితే, ఈ ఆర్థిక సంవత్సరం పరంగా చూస్తే మాత్రం, రూపాయి విలువ 2.8 శాతం తగ్గింది.

రూపాయి బలపడటానికి గల కారణాలు

దేశీయ ఈక్విటీ మార్కెట్లో ఈ వారంలో ఈఖఎ (విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల) నికర కొనుగోళ్లు పెరగడం కూడా ఓ కారణమని నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు ఫెడ్ రేట్ల విషయంలో కూడా ఎలాంటి పెరుగుదల లేకపోవడం, డాలర్ తగ్గడంతో రూపాయి విలువ పెరిగింది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు కూడా రెండో రోజు వరుసగా పెరిగాయి.డబ్ల్యుటీఐ ముడి చమురు ధర 0.19 శాతం పెరిగి 67.94 డాలర్ల వద్ద నమోదైంది. ఈ సమయంలో ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్థిరమైన ఈఎఎ ఇన్‌ఫ్లోల కారణంగా రూపాయి బలపడింది. డాలర్ బలహీనత నేపథ్యంలో మార్కెట్ లో రూపాయి మదుపరులకు ఆశాజనకమైన పరిణామాలను అందించింది. ఈ క్రమంలో రూపాయి వచ్చే కొన్ని వారాలలో 86.00-86.80 శ్రేణి మధ్య ట్రేడవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

సమీప కాలంలో రూపాయి 86.00 నుంచి 86.80 మధ్య ట్రేడవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో కొంత మెరుగుదల ఉన్నప్పటికీ, రూపాయి 85.80 స్థాయికి చేరే అవకాశమున్నట్లు వెల్లడించారు. డాలర్ ఇండెక్స్, ఇది ప్రపంచంలోని విదేశీ కరెన్సీలతో పోలిస్తే యుఎస్ డాలర్ విలువను కొలిచే సూచిక 0.16 శాతం పెరిగి 104.01కి చేరుకుంది. మార్చిలో డాలర్ ఇండెక్స్ 3.4 శాతం బలహీనపడింది. ఇది నవంబర్ 2022 తర్వాత అత్యధికంగా పతనమైంది. ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ద్రవ్యోల్బణ సమస్యలు పెరిగిన నేపథ్యంలో, డాలర్ ఇండెక్స్ తిరిగి 104.13 వద్ద చేరవచ్చని అంచనా వేశారు.

హై-రిజల్యూషన్ మ్యాపింగ్ మరియు CORS టెక్నాలజీని భూ పరిపాలన కోసం ప్రదర్శించే వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మార్చి 22:పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ వారి ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ కార్యక్రమం మరియు హర్యానా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కింద విదేశాంగ మంత్రిత్వ శాఖతో కలిసి, మార్చి 24 నుండి మార్చి 29, 2025 వరకు హర్యానాలోని గురుగ్రామ్‌లోని ఊఎఖం కాంప్లెక్స్‌లో "ఇంటర్నేషనల్ వర్క్‌షాప్ ఆన్ ల్యాండ్ గవర్నెన్స్''ను నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భూ పాలన సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న విధానాలను అన్వేషించడానికి ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు ఆగ్నేయాసియాలోని 22 దేశాల నుండి ఈ వర్క్‌షాప్ భారతదేశ మార్గదర్శక ఎంఓఓఎంఎం పథకాన్ని ప్రదర్శిస్తుంది, ఇది ఆస్తి యజమానులకు చట్టపరమైన యాజమాన్య పత్రాలను అందించడానికి డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ నివాస ప్రాంతాలను విజయవంతంగా మ్యాప్ చేసింది. తుర్క్‌మెనిస్తాన్, కొలంబియా, జింబాబ్వే, ఫిజి, మాలి, లెసోతో, సియెర్రా లియోన్, వెనిజులా, మంగోలియా, టాంజానియా, ఉజ్బెకిస్తాన్, ఈక్వటోరియల్ గినియా, కిరిబాటి, సావో టోమ్ మరియు ప్రిన్సిప్, లైబీరియా, ఘనా, అర్మేనియా, హోండురాస్, ఎస్వాటిని, కంబోడియా, టోగో మరియు పాపువా న్యూ గినియాతో సహా 22 దేశాల నుండి 40 మందికి పైగా సీనియర్ అధికారులు వర్క్‌షాప్ సందర్భంగా భూ పాలనపై ఉత్తమ పద్ధతులను మార్పిడి చేసుకుంటారు.

కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ లక్నో నుండి దేశవ్యాప్తంగా 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కు నాయకత్వం వహిస్తారు

న్యూఢి ల్లీ, మార్చి 22:స్థూలకాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, కేంద్ర యువజన వ్యవహారాలు ఉ క్రీడలు మరియు కార్మిక ఉ ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మార్చి 23, 2025న దేశవ్యాప్తంగా జరిగే 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' ఉద్యమంలో పాల్గొంటారు. కేంద్ర మంత్రితో ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీమతి ఆనందిబెన్ పటేల్ మరియు ఉత్తరప్రదేశ్ క్రీడలు ఉ యువజన వ్యవహారాల మంత్రి శ్రీ గిరీష్ చంద్ర యాదవ్ కూడా పాల్గొంటారు.

డాక్టర్ మాండవీయ మెరైన్ డ్రైవ్ (సామాజిక్ పరివర్తన్ స్థల్) నుండి సమతా ములక్ చౌరాహా వరకు 3 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కి 1090 చౌరాహా వరకు తిరిగి వస్తారు, 400 మందికి పైగా సైక్లిస్టుల బృందానికి నాయకత్వం వహిస్తారు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఊబకాయంతో పోరాడాలనే మరియు ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని గడపాలనే సందేశాన్ని వ్యాప్తి చేస్తారు.

మరో చోట, ఆసియా క్రీడల పతక విజేత జావెలిన్ త్రోయర్ కిషోర్ జెనా ముంబైలోని సుందరమైన అక్సా బీచ్‌లో జరిగే సైక్లింగ్ ఉద్యమంలో పాల్గొంటారు, న్యూఢిల్లీలో జరిగే ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు పాల్గొంటారు.ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా సైక్లింగ్ డ్రైవ్‌ను 4200 ప్రదేశాలలో నిర్వహించారు, ఇందులో సుమారు 2 లక్షల మంది వ్యక్తులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వాయు కాలుష్య స్థాయిలను తగ్గించడానికి ఈ ఉద్యమం పర్యావరణ అనుకూల పద్ధతులను కూడా ప్రోత్సహిస్తుంది. సైక్లింగ్ ఔత్సాహికులు, అథ్లెట్లు, కోచ్‌లు, క్రీడా శాస్త్ర నిపుణులు మొదలైన వారి భాగస్వామ్యంతో ఈ చొరవను బహుళ రాష్ట్రాలు ఉ కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహిస్తున్నారు.గతంలో, సైక్లింగ్ కార్యక్రమంలో భారత ఆర్మీ జవాన్లు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ మరియు లోవ్లినా బోర్గోహైన్, సంగ్రామ్ సింగ్, శంకీ సింగ్, నీతు ఘంఘాస్, సవీతి బూరా, పారిస్ పారాలింపిక్స్ కాంస్య పతక విజేత రుబినా ఫ్రాన్సిస్ మరియు సిమ్రాన్ శర్మ (పారా ప్రపంచ ఛాంపియన్) వంటి ప్రముఖులు పాల్గొన్నారు. రాహుల్ బోస్, అమిత్ సియాల్ మరియు గుల్ పనాగ్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.

ఒక బిలియన్ టన్ను: భారతదేశ ఇంధన భవిష్యత్తును బలోపేతం చేయడం!

న్యూఢిల్లీ, మార్చి 22:భారతదేశం బొగ్గు ఉత్పత్తిలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి 20, 2025న ఒక బిలియన్ టన్నుల (బ)ను అధిగమించింది. ఈ అద్భుతమైన విజయం గత ఆర్థిక సంవత్సరం 997.83 మిలియన్ టన్నుల (ఓ) బొగ్గు ఉత్పత్తి కంటే 11 రోజులు ముందుగా వచ్చింది, ఇది భారతదేశం దాని ఇంధన డిమాండ్లను నిర్ధారించడంలో మరియు పారిశ్రామిక, వ్యవసాయ మరియు మొత్తం ఆర్థిక వృద్ధిని నడిపించడంలో గణనీయమైన పురోగతిని నొక్కి చెబుతుంది.

బొగ్గు రంగం విజయానికి బొగ్గు ప్రభుత్వ రంగ సంస్థలు (ఖూజలు), ప్రైవేట్ ఆటగాళ్ళు మరియు 350 కి పైగా బొగ్గు గనులలో దాదాపు 5 లక్షల మంది గని కార్మికుల అంకితభావంతో కూడిన శ్రామిక శక్తి యొక్క అవిశ్రాంత కృషి కారణమని చెప్పవచ్చు. అనమానమైన అంకితభావంతో అనేక సవాళ్లను ధిక్కరించిన ఈ బొగ్గు గని కార్మికులు ఈ చారిత్రాత్మక మైలురాయిని సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

భారతదేశం తన శక్తి మిశ్రమంలో దాదాపు 55% బొగ్గుపై ఆధారపడుతుంది మరియు దేశంలోని విద్యుత్తులో దాదాపు 74% బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయడంలో మరియు ఇంధన భద్రతను నిలబెట్టడంలో బొగ్గు యొక్క కీలకమైన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి ప్రభుత్వ వ్యూహాత్మక సంస్కరణలు మరియు విధానాలను ప్రతిబింబిస్తుంది, గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టానికి సవరణలు మరియు బొగ్గు బ్లాకుల వాణిజ్య వేలం ద్వారా బొగ్గు రంగాన్ని ప్రైవేట్ ఆటగాళ్లకు తెరవడం వంటివి. ఈ చర్యలు దేశీయ బొగ్గు లభ్యతలో గణనీయమైన పెరుగుదలకు దారితీశాయి, క్రమంగా దిగుమతులను భర్తీ చేశాయి మరియు విదేశీ మారక ద్రవ్య ఆదాకు గణనీయంగా దోహదపడ్డాయి. 2024 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు, భారతదేశ బొగ్గు దిగుమతులు 8.4% తగ్గాయి, దీని ఫలితంగా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే దాదాపు వి5.43 బిలియన్లు (?42,315.7 కోట్లు) ఫారెక్స్ ఆదా అయింది.

ఈ మైలురాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది మరియు స్థిరమైన అభివృద్ధిని నిర్ధారిస్తూ ఇంధన రంగంలో స్వావలంబనను పెంపొందించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ కొనసాగుతున్న ప్రయత్నాలను హైలైట్ చేస్తుంది.

గోవా షిప్‌యార్డ్ రెండవ పి1135.6 ఫ్రిగేట్‌ను ప్రారంభించింది

న్యూఢి ల్లీ, మార్చి 22:భారతదేశంలోని ప్రధాన రక్షణ నౌకాశ్రయాలలో ఒకటైన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ప్రాజెక్ట్ 1135.6 (యార్డ్ 1259) యొక్క రెండవ యుద్ధనౌక 'తవస్య'ను నేడు, మార్చి 22, 2025న విజయవంతంగా ప్రారంభించడంతో మరో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఈ ప్రయోగం యుద్ధనౌకల నిర్మాణంలో భారతదేశం యొక్క స్వావలంబనలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది, ఇది రక్షణ తయారీలో ఆత్మనిర్భర్ భారత్ అనే దేశ దార్శనికతను బలోపేతం చేస్తుంది.

ఈ నౌకను ముఖ్య అతిథిగా హాజరైన గౌరవనీయ రక్ష రాజ్య మంత్రి శ్రీ సంజయ్ సేథ్ సమక్షంలో శ్రీమతి నీతా సేథ్ ఉత్సవపూర్వకంగా ప్రారంభించారు. ప్రపంచ సరఫరా గొలుసులను ప్రభావితం చేసే భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ, కేవలం ఎనిమిది నెలల్లోనే రెండు సంక్లిష్టమైన, ఆయుధ-ఇంటెన్సివ్ ఫ్రిగేట్‌లను ప్రయోగించడంలో జిఎస్ఎల్ సాధించిన అసాధారణ విజయాన్ని గౌరవనీయ రక్ష రాజ్య మంత్రి ప్రశంసించారు. నావికాదళం పెరుగుతున్న స్వావలంబనను ఆయన హైలైట్ చేస్తూ ఇలా అన్నారు:

ఈ ప్రయోగం భారత నౌకాదళ చరిత్రలో ఒక నిర్ణయాత్మక క్షణం, ఇది మన సాంకేతిక సామర్థ్యాలను మరియు స్వావలంబన పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, టార్పెడో లాంచర్లు, సోనార్ మరియు సహాయక నియంత్రణ వ్యవస్థలు వంటి కీలకమైన భాగాల విజయవంతమైన స్థానికీకరణ భారతదేశ నౌకానిర్మాణ పర్యావరణ వ్యవస్థ యొక్క పెరుగుతున్న స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుంది. "తవస్య ప్రయోగం భారత నావికాదళానికి ఒక ముందడుగు మాత్రమే కాదు, భారతదేశ వ్యూహాత్మక రక్షణ ఆశయాలకు ఒక పెద్ద ముందడుగు" అని మంత్రి అన్నారు.

3800 టన్నులకు పైగా స్థానభ్రంశంతో, హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మక ఆధిపత్యాన్ని నిర్ధారిస్తూ, విభిన్న శ్రేణి దాడి మరియు రక్షణ కార్యకలాపాలను నిర్వహించడానికి 'తవస్య' రూపొందించబడింది. అధునాతన స్టెల్త్ లక్షణాలు, అధిక-ఓర్పు సామర్థ్యాలు మరియు తదుపరి తరం పోరాట వ్యవస్థలతో కూడిన ఈ నౌక భారత నావికాదళం యొక్క కార్యాచరణ శక్తికి గణనీయమైన ప్రోత్సాహాన్ని సూచిస్తుందని మంత్రి అన్నారు.

యుద్ధనౌకల ఎగుమతుల్లో ప్రపంచ నాయకుడిగా ఎదగాలనే భారతదేశం యొక్క ఆశయాన్ని ఆయన పునరుద్ఘాటించారు, రక్షణ ఎగుమతుల్లో ఊఒ యొక్క మార్గదర్శక పాత్రను మరియు 2029 నాటికి ?50,000 కోట్ల రక్షణ ఎగుమతులను సాధించాలనే రక్షణ మంత్రిత్వ శాఖ దార్శనికతను ఉదహరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఊఒ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బ్రజేష్ కుమార్ ఉపాధ్యాయ్, షిప్‌యార్డ్ దేశానికి వ్యూహాత్మక రక్షణ ఆస్తిగా మారడం పట్ల విశేషమైన పరిణామాన్ని హైలైట్ చేశారు. "'తవస్య' ప్రారంభం అనేది స్వదేశీ యుద్ధనౌక నిర్మాణంలో మా నిరంతర కృషికి పరాకాష్ఠ. మధ్య తరహా నౌకానిర్మాణ సంస్థ నుండి, జిఎస్ఎల్ ఒక ప్రముఖ రక్షణ యార్డ్‌గా అభివృద్ధి చెందింది, ఇప్పుడు అత్యంత సంక్లిష్టమైన నావికా వేదికలను అందిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఖచ్చితత్వం, సామర్థ్యం మరియు జాతీయ భద్రతకు సాటిలేని నిబద్ధతతో ఉన్నత స్థాయి యుద్ధనౌక కార్యక్రమాలను అమలు చేయగల మా సామర్థ్యాన్ని పునరుద్ఘాటిస్తుంది" అని ఆయన అన్నారు.

ఈ సంక్లిష్ట ప్లాట్‌ఫామ్‌లను నిర్మించడానికి భారతీయ షిప్‌యార్డ్ చేసిన తొలి ప్రయత్నం ఇది, వీటిని గతంలో పూర్తిగా నిర్మించిన స్థితిలో దిగుమతి చేసుకున్నారు. స్వదేశీ కంటెంట్ 56% కంటే ఎక్కువగా ఉండటంతో, విదేశాలలో నిర్మించిన ఇలాంటి నౌకలలో 25% కంటే చాలా ఎక్కువగా, ఈ ఫ్రిగేట్ భారతదేశ ఇంజనీరింగ్ పరాక్రమానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ, జాతీయ భద్రతను బలోపేతం చేస్తుంది మరియు ప్రపంచ రక్షణ పర్యావరణ వ్యవస్థలో భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేస్తుంది. బలీయమైన బహుళ-పాత్ర స్టీల్త్ ఫ్రిగేట్ నావల్ వార్‌ఫేర్ - ఎయిర్, సర్ఫేస్ మరియు సబ్-సర్ఫేస్ - యొక్క పూర్తి స్పెక్ట్రంలో పనిచేయడానికి రూపొందించబడింది - సాటిలేని కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది.

జిఎస్ఎల్ యొక్క అద్భుతమైన అమలు రికార్డు భారతదేశ రక్షణ నౌకానిర్మాణ పరిశ్రమలో దీనిని ముందంజలో ఉంచింది. షిప్‌యార్డ్ ఒక సంవత్సరంలోపు ఏడు నౌకలను విజయవంతంగా ప్రయోగించింది, ఇది బహుళ-డొమైన్, తదుపరి తరం నౌకలను అందించడంలో దాని సామర్థ్యాలను నొక్కి చెబుతుంది.

సముద్రంలో సాహసోపేతమైన మెడెవాక్ ఆపరేషన్

న్యూఢిల్లీ, మార్చి మార్చి 22 25 తెల్లవారుజామున, గోవాకు పశ్చిమాన 230 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న పనామా జెండా కలిగిన బల్క్ క్యారియర్ అయిన ఓఎ హీలాన్ స్టార్ నుండి భారత నావి కాదళం కీలకమైన మెడికల్ ఎవాక్యుయేషన్ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది.మార్చి 20, 21 తేదీ రాత్రి, ముంబైలోని ఇండియన్ కోస్ట్ గార్డ్ మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ హీలాన్ స్టార్‌లోని నలుగురు సిబ్బందికి తీవ్రమైన కాలిన గాయాలు అయాయని మరియు వారికి తక్షణ వైద్య సంరక్షణ అవసరమని భారత నావికాదళానికి తెలియజేసింది.

వేగంగా స్పందించిన నేవీ, సహాయం అందించడానికి రెండు నౌకలు, ఎఐఓ విక్రాంత్ మరియు దీపక్‌లను వారి కొనసాగుతున్న మోహరింపు నుండి మళ్లించింది.

మార్చి 21, 25న తెల్లవారుజామున, విక్రాంత్ నుండి వచ్చిన సీకింగ్ హెలికాప్టర్ ఒక సవాలుతో కూడిన వించింగ్ ఆపరేషన్ నిర్వహించి, గాయపడిన ముగ్గురు సిబ్బందిని - ఇద్దరు చైనీస్ మరియు ఒక ఇండోనేషియా జాతీయులను - ఎంవి హీలాన్ స్టార్ నుండి తరలించింది. దురదృష్టవశాత్తు, నాల్గవ సిబ్బంది అప్పటికే గాయాల పాలయ్యారు. రక్షించబడిన సిబ్బందిని వెంటనే గోవాలోని ఐఎన్ఎస్ హంసాకు తరలించారు, అక్కడ నుండి వారిని తదుపరి వైద్య సంరక్షణ కోసం సివిల్ ఆసుపత్రికి తంలించారు.జాతీయ సముద్ర సరిహద్దలకు మించి, సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రాణాలను కాపాడే ప్రయత్నాలకు మరియు మానవతా సహాయానికి వేగవంతమైన ప్రతిస్పందనకు భారత నావికాదళం మరియు భారత తీర రక్షక దళం యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ ఆపరేషన్ నొక్కి చెబుతుంది.

రేషన్ బియ్యం అక్రమ స్టాక్ ఉన్న ఓ ఇంటికి తాళం

- రేషన్ బియ్యం తో ఎవరు దందా చేసినా జైలు కు పంపడం ఖాయం
-పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్

చింత పల్లి మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రేషన్ బియ్యం తో ఎవరు దందా చేసినా జైలు కు పంపడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం నాడు ఆయన చింత పల్లి మండలం కుర్మేడు,వింజమూరు ల్లో చౌక దుకాణాల ను,కిరాణా దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..లబ్ది దారుల వద్ద అధిక ధరకు రేషన్ కొని అత్యధిక ధరకు కొందరు వ్యక్తులు రేషన్ బియ్యం అమ్ముతున్నారని, వారు ఎంతటి వారైనా జైలు కు పంపడం ఖాయం అని రఘునందన్ హెచ్చరించారు.వింజమూరు లో కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.ఆయా దుకాణాల వారికి రేషన్ బియ్యం కొనవద్దని హెచ్చరించారు.రేషన్ బియ్యం

అత్యుత్తమ క్రీడాకారులకు వైమానిక దళ ప్రధానాధికారి పురస్కారాలు

న్యూఢిల్లీ, మార్చి 22: ఎయిర్ ఫోర్స్ స్టేషన్ న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో, సర్వీసెస్, జాతీయ మరియు అంతర్జాతీయ రంగాలలో రాణించిన ఐఎఎఫ్ యొక్క ప్రతిభావంతులైన క్రీడాకారులను వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపి సింగ్ సత్కరించారు. సర్వీసెస్/జాతీయ/అంతర్జాతీయ వేదికలలో పతకాలు గెలుచుకోవడం ద్వారా దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన మొత్తం 40 మంది క్రీడాకారులు మరియు 11 మంది అగ్నివీర్వాయు (క్రీడలు) మరియు ఇంటర్ సర్వీసెస్/జాతీయ ఛాంపియన్‌షిప్‌లు/గేమ్‌లలో విజేతలుగా నిలిచిన భారత వైమానిక దళానికి చెందిన ఏడు జట్లను ఈ వేడుకలో సత్కరించారు.

ఐఏఎఫ్ క్రీడాకారుల విజయాలను హైలైట్ చేస్తూ సిఏఎస్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్పోర్ట్స్ బులెటిన్ 2024ను కూడా ఆవిష్కరించింది. తన ప్రసంగంలో, ఎంఈ క్రీడాకారుల అద్భుతమైన విజయాలకు మరియు ఎంఈలో పోటీతత్వ క్రీడా సంస్కృతిని పెంపొందించినందుకు వారి పని తీరును అభినందించారు. ఆయన విజేతలను అభినందించారు మరియు ఐఏఎం నైతికతను కొనసాగిస్తూ పట్టుదల మరియు స్థిరత్వాన్ని కొనసాగించాలని మరియు క్రీడల ప్రోత్సాహాన్ని నిర్ధారించాలని వారికి సూచించారు.

జగన్‌కు ఊహించని షాక్... హైకోర్టులో హరిరామజోగయ్య పిటీషన్

హైదరాబాద్ మార్చి 22(ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పురోగతిపై ఇవాళ(శుక్రవారం) తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమోటోగా ప్రత్యేక ధర్మాసనం విచారిస్తుంది. హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి హైకోర్టు విచారించింది. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకుడు చేగొండి హరి రామజోగయ్య పిటీషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని కోర్టుకు ఏఏజీ తెలిపింది. ఈ విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ సమయం కోరింది. వేగంగా విచారణ చేపట్టాలని ఇదే హైకోర్టు ఆదేశాలిచ్చిందని హరిరామజోగయ్య తరఫు న్యాయవాది తెలిపారు. మార్చి 31వ తేదీ వర

వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో 25ఐచి సౌర విద్యుత్ వ్యవస్థ ప్రారంభం

- మూడు నెలల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన 55 మంది డేటా సైన్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

హైదరాబాద్, మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); నగరంలోని కోటిలోని వీరనారి చాకలి ఇలమ్మ విశ్వవిద్యాలయం (గతంలో మహిళల విశ్వవిద్యాలయ కళాశాల) తన క్యాంపస్‌లో 25 ఐచి సౌర విద్యుత్ వ్యవస్థ సంస్థాపనను ఏర్పాటు చేసి ప్రారంభించింది, ఇది స్థిరత్వం మరియు పునరుత్పాదక ఇంధన స్వీకరణ వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఇది డేటా సైన్స్, స్వల్పకాలిక కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందించింది. ఈ రెండు కార్యక్రమాలకు ఆబా టెక్ ఇండియా మద్దతు ఇచ్చింది. ఈ చొరవ పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు. సౌరశక్తి, దాని కార్యకలాపాలు మరియు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో దాని విస్తృత ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు నగరంలో అమలు చేసే సంస్థ యునైటెడ్ వే ఈరోజు విడుదల చేసిన ప్రెస్ నోట్ పేర్కొంది. డేటా సైన్స్‌లో మూడు నెలల ఇంటెన్సివ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 55 మంది మహిళా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

చేయబడ్డాయి. పాఠ్యాంశాల్లో పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా అనలిటిక్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌పై మాడ్యూల్స్ ఉన్నాయి, ఇవి ఆధునిక శ్రామిక శక్తికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేస్తాయి. ఈ పరివర్తనాత్మక చొరవను స్పాన్సర్ చేసినందుకు ఆబా టెక్ ఇండియాకు మరియు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వారి అమూల్యమైన మద్దతు కోసం యునైటెడ్ వే హైదరాబాద్‌కు విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రయత్నాలు క్యాంపస్‌లో స్థిరత్వాన్ని పెంపొందించేటప్పుడు అత్యాధునిక జ్ఞానంతో విద్యార్థులను శక్తివంతం చేయాలనే నిబద్ధతను నొక్కి చెప్పారు.

ఎస్టీ హాస్టల్‌లో పురుగుల అన్నం.. రోడ్డెక్కిన విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 22:జూబ్లీ హిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్‌లోని ఆరోగ్య నగర్‌లో ఉన్న ఎస్టీ గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు ప్లేట్లు చేత పట్టుకుని ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేస్తూ బైఠాయించారు. నాణ్యమైన ఆహారం అందించకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని.. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుకునే విద్యార్థులకు కేటాయించిన ఈ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో తరచుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు సరైన వసతులు కూడా లేవని.. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. సంఘటన వివరాలను ఫోన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలియజేసి విద్యార్థులతో మాట్లాడించారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..?

ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?

హైదరాబాద్ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

మోతాదు మించకూడదు..

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

పొట్టలోని అసౌకర్యానికి..

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

శిరోజాలు, చర్మానికి..

బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య ఛాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

హైదరాబాద్, మార్చి 22: అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని, అలాగే రాజీవ్ యువ వికాస పథకానికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా నేటికీ రేషన్ కార్డులు మంజూరు విషయంలో జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా మార్చి 8న రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పి రెండు వారాలు కావస్తున్నా రేషన్ కార్డుల పంపిణీ ఊసే లేదన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఆదిలోనే హంసపాదులా మారిందని విమర్శించారు. అర్హులు పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఏదైనా పథకానికి దరఖాస్తు చేద్దామంటే రేషన్ కార్డు లేకపోవడం శాపంలా మారిందన్నారు. ఇప్పటికైనా రేషన్ కార్డులను మంజూరు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పసుపులేటి వంశీ, చింటు, కొండ హనుమంతరావు, బబ్లు, అభి, సురేశ్ పాల్గొన్నారు.

యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలి

-అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు

న్యూ ఢిల్లీ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీవలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

ఉప కాల్వల నిర్మాణం చేపట్టకపోవడంతోనే సాగునీటి కష్టాలు : శాసనసభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మెదక్, మార్చి 22: మా దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఉన్నా నియోజకవర్గ రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఉప కాల్వల నిర్మాణం చేపట్టకపోవడంతోనే సమస్య నెలకొందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావించారు. శనివారం అసెంబ్లీలో దుబ్బాక నియోజకవర్గంలో సాగునీరు, కరెంట్, మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన నిధుల గురించి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రస్తవించారు.

దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్నసాగర్ ప్రాజెక్టున్నా నియోజకవర్గంలో సాగునీటి సమస్యతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై భారీ నీటిపారుదల శాఖ మంత్రికి విన్నవించిన ఫలితం లేకపోయిందన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టుల నుండి దుబ్బాక నియోజకవర్గానికి సాగునీరు వస్తుందని, ఇందులో 10, 11,12,13 ప్యాకేజీల ద్వారా ఉప కాల్వలు నిర్మించాల్సి ఉందన్నారు.

ఉప్పరపల్లి కెనాల్, శంకరంపేట కెనాల్, రామయంపేట కెనాల్, సిద్దిపేట కెనాల్‌లు (ప్రధాన కాల్వలు) ఉన్నాయని, వీటినుండి పిల్ల కాల్వల నిర్మాణం పూర్తికాక సంబంధిత గ్రామాల రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడు ఉప కాల్వల ద్వారా సాగునీరు వస్తుందని చాలా మంది రైతులు వరి నాట్లు వేసి, సాగునీరందక నష్టపోయారని తెలిపారు.

సొంత డబ్బులతో కాల్వలు తీసుకుంటున్న ప్రభుత్వ స్పందన లేదు..

తమ సొంత మండలం దౌల్తాబాద్‌లోని అచ్చుమాయిపల్లి-పోతారం పిల్ల కాల్వ నిర్మాణం చేపట్టకపోవడంతో అక్కడి రైతులు సాగునీటి గోస వెల్లదీస్తున్నారని తెలిపారు. అక్కడి రైతులు తమ సొంత డబ్బులతో కాల్వలు తీసుకుంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఉప కాల్వల నిర్మాణంపై మెగా ఏజేన్సీ వారు పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులతో, ఏజేన్సీవారితో మాట్లాడి త్వరగా ఉప కాల్వలను నిర్మించి సమస్య పరిష్కరించాలన్నారు.

రైతులు డీడీలు కట్టినా ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు..

దుబ్బాక నియోజకవర్గంలో కరెంట్ సమస్య నెలకొందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

అస్తవ్యవస్థమైన కరెంట్ సరఫరాతో తరచు వ్యవసాయ మోటర్లు, ట్రాన్సుఫార్మర్లు కాలిపోతున్నాయని తెలిపారు. ట్రాన్సుపార్మర్లు, కరెంట్ పోల్స్ రైతులకు ఇవ్వాలని ఎలక్ట్రిసిటీ అధికారులు స్టోర్స్‌లలో సామాగ్రి లేదని చెబుతున్నారని తెలిపారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు రైతులు డీడీలు కట్టినా ఇవ్వడం లేదన్నారు.

దుబ్బాక మున్సిపల్‌కు మంజూరైన రూ.20 కోట్లు విడుదల చేయాలి..

దుబ్బాక మున్సిపల్‌కు గతంలో టీయూఐఎఫ్‌డీసీ ద్వారా రూ. 20 కోట్లు మంజూరయ్యాయని, వెజ్‌అండ్ నాన్‌వెజ్ మార్కెట్, టౌన్‌హాల్ తదితర వాటికి ప్రొసిడింగ్‌లు అందజేస్తే, మున్సిపల్‌కు మంజూరైన నిధులు తమ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వెంటనే ఆ నిధులు తిరిగి విడుదల చేసి దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీలలో జోష్ నింపుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- సంతోషం వ్యక్తం చేస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్

హైదరాబాద్ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);2028 బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా కదలిక తెస్తున్న తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ అన్ని పార్టీల సహకారం తీసుకుంటూ అన్ని పార్టీలను మెప్పించి ఒప్పించి మన వాటాను మనకు వచ్చే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారు తీన్మార్ మల్లన్న పోరాడితే పోయేది ఏమీ లేదు బానిసత్వం తప్ప ఇంకెన్నాళ్లు పల్లకీలు మోద్దాం పల్లకి ఎక్కుదాం పరిపాలననిద్దాం మన తీన్మార్ మల్లన్న ఆశ ద్వేష శ్వాస బీసీ రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం ఇవన్నీ సహకారం కావాలంటే మన ఓటే మన ఆయుధం బీసీ సమాజమా విద్యార్థులు విద్యావంతులు మేధావులు మహిళలు బీసీ మీడియా మిత్రులు అడ్వకేట్లు బీసీ సంపద వర్గాలు అందరం ఏకం కావలసిన సమయం ఆసన్నమైనది ఆలోచించి ధైర్యంగా ముందుకు అడుగు వేయండి ఇంకెన్నాళ్లు ఈ అగ్రకులాల ఆధిపత్యం మనమెంతో మనకంత (హిస్సా వాటా) (ఇజ్జత్ ఆత్మగౌరవం) (హుకుమత్ అధికారం) అనే బిసి ఉద్యమ నినాదంతో ముందుకు వెళదాం అని గల్లీ నుండి ఢిల్లీ వరకు జోష్ నింపుతున్న మన ఉద్యమ నేత తీన్మార్ మల్లన్న బీసీ ఆత్మ గౌరవ పోరాటాన్ని ఉవ్వెత్తున ఉద్యమించాలని కోరుకుంటున్నాను ఎక్కడ తగ్గేదేలే బీసీ ఉద్యమనేత బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపునిచ్చారు

విద్యుత్ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశానికి కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్

న్యూఢిల్లీ, మార్చి 22:విద్యుత్ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశం నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో జరిగింది.

కేంద్ర విద్యుత్ మరియు గృహనిర్మాణ ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభ మరియు రాజ్యసభకు చెందిన వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో, శ్రీ మనోహర్ లాల్ 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో విద్యుత్తు కీలకమైన అంశం అని హైలైట్ చేశారు. దేశంలో ఉత్పత్తి సామర్థ్యం అదనంగా మరియు విద్యుత్ డిమాండ్ పెరుగుదలకు అనుగుణంగా 2023 నుండి 2032 వరకు దేశంలో జోడించాల్సిన ప్రసార వ్యవస్థ వివరాలను జాతీయ విద్యుత్ ప్రణాళిక అందిస్తుందని ఆయన అన్నారు. విశ్వసనీయ విద్యుత్ వ్యవస్థకు అవసరమైన తగినంత ప్రసార వ్యవస్థ లభ్యతతో ఉత్పత్తి సామర్థ్యాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవచ్చని కూడా ఆయన తెలియజేశారు. ఔఇఖ- ప్రసార విధానం ప్రకారం, పదేళ్ల కాలంలో (2023 నుండి 2032 వరకు) దాదాపు 1.91 లక్షల కిలోమీటర్ల ప్రసార లైన్లు మరియు 1274 సిఇఏపరివర్తన సామర్థ్యాన్ని జోడించాలని ప్రణాళిక చేయబడింది.

2031-32 వరకు జాతీయ విద్యుత్ ప్రణాళిక-ప్రసారాన్ని కవర్ చేసే ప్రసార ప్రణాళికను సిఇఏ రూపొందించింది. ఈ ప్రణాళికను అక్టోబర్, 2024లో విడుదల చేశారు. విద్యుత్ చట్టం, 2003లోని సెక్షన్ 3 ప్రకారం, కేంద్ర విద్యుత్ అథారిటీ (సిఇఏ) జాతీయ విద్యుత్ విధానానికి అనుగుణంగా జాతీయ విద్యుత్ ప్రణాళికను సిద్ధం చేయాలి.

అకాల వర్షం సృష్టించిన బీభత్సం.. 125 ఎకరాల్లో పంట నష్టం

మెదక్, మార్చి 22: దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వడగలుల వర్షాలతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలరాలడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దౌల్తాబాద్ మండలంలోని తిరుమలాపూర్, మహమ్మద్ షాపూర్, సూరంపల్లి, దొమ్మాట, ముబారస్‌పూర్ తదితర గ్రామాల్లో యాసంగిలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంట అకాల వర్షానికి అవిరైపోయింది.

చేతి కందే సమయంలో..

ఎంతో కష్టపడి యాసంగి సాగులో వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా చేతి కందే సమయంలో కండ్ల ముందే అకాల వర్షానికి కిందపడిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఓవైపు నీటి కొరత.. మరోవైపు అడుగంటిన భూగర్భ జలాలు.. నీటి కోసం భగీరథ ప్రయత్నాలు చేసి పంటలు సాగు చేయగా కోతకు వచ్చే సమయంలో అకాల వర్షానికి నష్టం రావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

కాగా శనివారం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్‌తోపాటు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన పంట వివరాలను సేకరించారు. సుమారు 175 ఎకరాల్లో పంట నేల వాలిందని ఏవో పేర్కొన్నారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వడాల రాములు, నాయకుడు బండారు లాలయ్య కోరారు.

ఎలాన్ మస్క్ కు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, మార్చి 22:ఎనిమిది రోజుల మిషన్ కోసం అనివెళ్లి దాదాపు తొమ్మిది నెలల పాటూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భూమిపైకి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. స్పేస్‌ఎక్స్ కంపెనీకి చెందిన క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా ఆస్ట్రోనాట్స్ భూమికి చేరారు. నిర్దేశిత సమయం కంటే సుదీర్ఘకాలం అంతరిక్షంలోనే ఉండిపోయిన వీరికి అదనపు వేతనాలు ఉంటాయా..? లేదా..? అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో వీరికి అదనపు వేతనం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. వాళ్లకు ఓవర్‌టైమ్ జీతాన్ని తన సొంత డబ్బుతో చెల్లిస్తానని ప్రకటించారు. 'సునీతా విలియమ్స్, విల్మోర్‌కు ఎలాంటి అదనపు వేతనం ఉండదా..?' అని విలేకరులు ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి అధ్యక్షుడు స్పందిస్తూ.. 'నేను చేయాల్సివస్తే.. నా జేబు నుంచి వారికి ఓవర్‌టైమ్ జీతం చెల్లిస్తా' అంటూ సమాధానం ఇచ్చారు. ఇక ఇదే సందర్భంగా వ్యోమగాములను సురక్షితంగా భూమ్మీదకు తీసుకొచ్చేందుకు సాయం చేసిన ఎలాన్ మస్క్ కు ట్రంప్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆహ్వానం
తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్.
డా. వాసాల వరప్రసాద్ రచన
వెలుగుపూల ఆకాశం
కవితా సంపుటి ఆవిష్కరణ సభ
23 మార్చి, 2025 ఆదివారం ఉ॥ 10 గంటలకు
వాగీశ్వరి డిగ్రీ కళాశాల, గీతాభవన్ ప్రక్కన, కరీంనగర్.
సభాధ్యక్షులు : సి.వి.కుమార్ అధ్యక్షులు, తెరవే-కరీంనగర్ జిల్లా
ముఖ్య అతిథి & ఆవిష్కర్త : డా. నలిమెల భాస్కర్ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
అంకితోత్సవం : మాతృమూర్తి శ్రీమతి వాసాల పద్మావతి
విశిష్ట అతిథులు : డా. కలువకుంట రామకృష్ణ ప్రధానాచార్యులు, శ్రీ రాజరాజేశ్వర కళాశాల, కరీంనగర్.
బూర్ల వేంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెరవే-తెలంగాణ
ఆత్మ వాక్యం : అన్నవరం దేవేందర్ ప్రముఖ కవి, రచయిత, కాలమిస్ట్
గాజోజు నాగభూషణం ప్రముఖ కవి, కథకుడు, గాయకుడు
పిన్నమనేట్టి రవీంద్ర సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్, కవి
పుస్తక సమీక్షకులు : పెనుగొండ బసవేశ్వర్, కవి, కార్టూనిస్ట్
సమన్వయం : మెరుగు ప్రవీణ్ & బాలసాని కొమురయ్య
సాహిత్యాభిమానులందరికీ సాదర స్వాగతం...
ఆహ్వానించువారు : దామరకుంట శంకరయ్య, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల వేదిక, కరీంనగర్.
విందు : కార్యక్రమానంతరం

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వాడీవేడి చర్చ

-రూ.8,029 కోట్లకుపైగా విడుదల : మంత్రి సీతక్క

-గత ప్రభుత్వం బకాయిలు దశలవారీగా విడుదల

హైదరాబాద్, మార్చి 22:తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఎనిమిదో రోజు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పై వాడీవేడీ చర్చ జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.8,029 కోట్లకుపైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.5,520.60 కోట్ల బకాయి ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4,341 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. దీంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను దశల వారీగా తీరుస్తున్నామని స్పష్టం చేశారు. కాలేజీల యాజమాన్యం పిల్లల సర్టిఫికెట్స్ ఇవ్వడం ఆపొద్దని కోరారు. యాజమాన్యాలకు భరోసా కల్పిస్తామని, ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యాజమాన్యాలతో మాట్లాడారని చెప్పారు. ప్రస్తుతం పంట రుణమాఫీ పథకం లాంటి వాటికి నిధులు విడుదల చేయడంతో మిగతా శాఖలపై కొద్దిగా భారం పడుతోందని చెప్పారు. దాదాపు రూ.1,200 కోట్లకు టోకెన్స్ కూడా రైజ్ చేసినట్లు తెలిపారు. బిల్స్ అనేవి కంటిన్యూ ప్రాసెస్ అని, దశల వారీగా బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

అప్పటి కాంగ్రెస్ రూ.రెండు వేల కోట్లు బకాయిలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన సమయంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టి పోయిందని కౌంటర్ ఇచ్చారు. వాటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము చెల్లించామని గుర్తుచేశారు. పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి వాటి వల్ల ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతి సంవత్సరం రూ.2వేల కోట్లకు తగ్గకుండా తొమ్మిదిన్నర ఏళ్లలో రూ.20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసినట్లు వివరించారు.

విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు : కూనంనేని

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల చుట్టూ తిప్పుకుంటున్నారని తెలిపారు. బకాయిల వల్ల కొన్ని చిన్న కాలేజీలు నడపడం కష్టంగా ఉందని, పలు కాలేజీలు మూతబడ్డాయని చెప్పారు. వెంటనే బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

బకాయిలు క్లియర్ చేయాలి : రాజేశ్వర్ రెడ్డి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అద్దె, కరెంట్ బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

ఈ ఏడాదే మొత్తం క్లియర్ చేయాలి: పాల్వాయి

బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ.. ఈ ఏడాదే మొత్తం బకాయిలు క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అరకొర నిధులు కేటాయించడం సరికాదని, బకాయిలు ఇంకా పేరుకుపోయే ప్రమాదం ఉందని సూచించారు.

టీ ప్రైడ్ కింద 45 శాతం రాయితీ: మంత్రి శ్రీధర్‌బాబు

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షల లోపు మూడో వంతు రాయితీ ఇస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పారిశ్రామిక వినియోగం కోసం భూ మార్పిడి చార్జీలు రూ.10 లక్షలకు పరిమితం చేశామన్నారు. యూనిట్‌కు రూ.1.50 చొప్పున నిర్ణీత విద్యుత్ రీయింబర్స్‌మెంట్ ఉంటుందన్నారు. రూ.కోటి పరిమితితో ఐఐడీఎఫ్ నుంచి మౌలిక సౌకర్యాల కల్పన ఉంటుందని స్పష్టం చేశారు.

కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా.. జాతీయ నాయకత్వమా..

- సొంత పార్టీ నేతలపై మరోసారి రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ మార్చి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రానికి త్వరలో కొత్త బిజెపి అధ్యక్షుడు వస్తాడని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా? జాతీయ నాయకత్వమా? అని ప్రశ్నించారు. మరోసారి సొంత పార్టీ నేతలపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని.. రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారని ఎద్దేవా చేశారు. గతంలో చేసిన అధ్యక్షుడు గ్రూప్ తయారు చేసి పార్టీకి నష్టం చేశారని.. కొత్త అధ్యక్షుడు కూడా అదే గ్రూప్‌ఇజం చేస్తే పార్టీకి మరింత నష్టమని ఆయన అన్నారు.ప్రస్తుతం మంచి నాయకుల చేతులు కట్టి పక్కన పడేశారని.. సీనియర్ నేతలకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. కొత్త బిజెపి అధ్యక్షుడు సిఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దని అన్న ఆయన అది సీనియర్ నేతలు, కార్యకర్తల మనస్సులో మాట అని దాన్ని బయటపెడుతున్నట్లు తెలిపారు. పార్టీ నేతలకు చెప్పాలే గానీ, మీడియాకు చెప్పవద్దని కొందరు చెబుతున్నారని అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తెస్తే వినకపోతేనే ప్రజల ముందు పెడుతున్న అని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సీనియర్ జర్నలిస్ట్ శ్రీ పి. విజయ బాబు కు గౌరవ డాక్టరేట్

హైదరాబాద్, మార్చి 22:రష్యా – ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధంతో అల్లకల్లోలం సాగుతున్నా ఎంబీబీఎస్ విద్యార్థుల కలలు సాకారమయ్యాయి. ఉజ్బెకిస్థాన్లో విజయవంతంగా ఎంబీబీఎస్ పూర్తి చేసిన భారతీయ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమాన్ని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో గురువారం ఘనంగా నిర్వహించారు. నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నియో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ఏఐజీ ఆస్పత్రిలో మూడో సంవత్సరం నిర్వహించడం విశేషం.

రష్యా – ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలయ్యాక వీరందరినీ విద్య సంవత్సరం దెబ్బ తినకుండా ఉక్రెయిన్ నుంచి ఉజ్బెకిస్థాకు నియో ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యం లో తరలించారు. డాక్టర్ దివ్య సునీత రెడ్డి , డాక్టర్ రాజ్ ఆధ్వర్యం లోని నియో సంస్థ కు సీనియర్ పాత్రికేయులు, ఖీఎ మాజీ కమిషనర్ పి. విజయ బాబు పాతిక సంవత్సరాలుగా గౌరవ సలహాదారునిగా వ్యవహరిస్తునారు. విదేశాలకు వెళ్ళే విద్యార్థులు మానసిక వత్తిళ్లు జయించా డానికి మోటివేటర్ ఉంటూ ,అవసరమైనప్పుడు విదేశాలలో జరిగే విద్యార్థుల కార్యక్రమాలకు హాజరు అవుతుంటారు .ముఖ్యంగా యుక్రెయిన్ –రష్యా యుద్ధ సమయంలో విద్యార్థులను సురక్షితంగా వెనక్కు రప్పించటానికి డాక్టర్ సునీత రెడ్డి, డాక్టర్ కృష్ణం రాజులకు విశేషనీ గా దోహద పడ్డారు. ఇండియా న్యూస్ఇన్ యూరప్ సర్వీసెస్ ప్రతినిధి గా అనుభవం వున్న విజయబాబు విదేశి విద్యా సాంస్కృతిక వ్యవహారాలలో అందిస్తున్న కృషికి వుజ్బెకిస్తాన్ లోని బుఖారా స్టేట్ వెడికల్ యూనివర్సిటీ పి.విజయబాబు ని గౌరవ డాక్టరేట్ తోనూ ,

ప్రపంచ వైద్య, విద్య, ఆరోగ్య సంరక్షణకు చేసిన కృషిని గుర్తిస్తూ ఏఐజీ ఆస్పత్రి వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి అవిసెన్నా అవార్డు, గౌరవ ప్రొఫెసర్ పదవితో ఆయనను సత్కరించారు. ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ద్వారా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు, బుఖారా స్టేట్ మెడికల్ ఇన్స్టిట్యూట్ ప్రతినిదులు, ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయ సభ్యులు పాల్గొన్నారు.

?ఉజ్బెకిస్థాన్లో విజయవంతంగా ఎంబీబీఎస్ పూర్తి చేసిన 114 మంది (76శాతం) విద్యార్థులు తమ తొలి ప్రయత్నంలోనే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ) లో ఉత్తీర్ణులయ్యారు. స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన డాక్టర్ దివ్య సునీతా రెడ్డి ,డాక్టర్ కృష్ణం రాజుని ,డాక్టర్ వెలుగుబంటి రోహిత్ ని ఉజ్బెకిస్తాన్ ప్రతినిధులు అభినందించారు .

మంగళగూడెంలో ఎండిన పంట పొలాల పరిశీలన

ఖమ్మం మార్చి 22 : ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం గ్రామంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేసిన వరి పంట పొలాలను శనివారం జిల్లా వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. సాగునీరు సరిపడ లేక నెర్రెలు పారుతున్న పంట పొలాలకు సంబంధించి శనివారం నమస్తే తెలంగాణలో యాసంగి ఆశలు ఆవిరి అనే కథనం ప్రచురితమైన నంగతి తెలిసింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నగేశ్, కూసుమంచి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి బి.సరిత, ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట పొలాలను పరిశీలించారు. రైతులతో డీఏఓ ముఖాముఖిగా మాట్లాడారు. సాగు విస్తీర్ణం, సాగునీటి లభ్యత, తదితర విషయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ గోడు వెళ్లబోసుకున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదని, ఊహించని విధంగా నీటి ఎద్దడి ఏర్పడిందని వాపోయారు. మరో వారం పది రోజులు దాటితే గ్రామ పొలిమేరలో ఎక్కడా నీరు దొరికే అవకాశం లేదన్నారు. పశువులకు సైతం తాగునీటి మబ్బు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం పంటలు బయటపడాలంటే ఎన్నారం చెరువు నుంచి తూము వదులుడే మార్గం అన్నారు.రైతులు ఇచ్చిన సమాచారం అనుగుణంగా అధికారులు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఎన్నారం గ్రామ చెరువును సందర్శించి చెరువులో నీటి నిల్వలను పరిశీలించారు. రైతుల పరిస్థితి, నీటి అధికారులకు ఫోన్‌లో వివరించారు. అదేవిధంగా డీఏఓ మాట్లాడి నీటి విడుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఓతో పాటు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అవసరం మేరకే పంటలకు తడులు ఇవ్వాలి : ఏడీఏ స్వర్ణ విజయచంద్ర

ఖమ్మం, మార్చి 22:: ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని పాతర్లపాడు, రేపల్లెవాడ గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, వరి పంటలను మధిర డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు (ఏడీఏ) స్వర్ణ విజయచంద్ర శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు సాగు చేసిన పంటలకు ఏ మేరకు నీటి తడులు కావాలో అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల చివరి నాటికి నాగార్జునసాగర్ జలాలు విడుదల చేస్తారన్నారు. రైతులు అవసరాల మేరకు మాత్రమే పంటలకు తడులు ఇవ్వాలన్నారు. యాసంగి సీజన్‌లో ఎక్కువగా యూరియా వాడకం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన సలహా మేరకు యూరియాను వినియోగించాలన్నారు. అనంతరం పీఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా చేస్తున్న ఫిజికల్ వెరిఫికేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మానస, ఏఈఓ తేజ, రైతులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోండి.. స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 22:తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి కోమటిరెడ్డి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని స్పీకర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో బీఆర్ఎస్ శాసన సభాపక్షం పేర్కొంది.

బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు రాలేదని, నల్లగొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్కో అకౌంట్ తెరవలేదని కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆధారాలు సమర్పించారు. తక్షణమే కోమటి రెడ్డి పై తమ సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అనుమతించాలని బీఆర్ఎస్ శాసన సభాపక్షం స్పీకర్‌ను కోరింది.

రైతులంటే ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ధ్వజం

గోదావరిఖని, మార్చి 22: గోదావరి గోస పేరుతో గోదావరిఖని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంఘీభావం ప్రకటించారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్‌కు చేరుకున్న పాదయాత్ర వద్దకు వచ్చిన కల్వకుంట్ల కవిత గోదావరి గోస పాదయాత్రకు స్వాగతం పలికి ఈ సందర్భంగా కోరుకంటి చందర్‌ను అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని ఆరోపించారు.

బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బ్యారేజీకి పగుళ్లు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా.. ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు.

గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్‌పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయమని కొనియాడారు. "ఒకప్పుడు తలాపున పారేటీ గోదారి.. మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారు" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.

ఆహ్వానం
జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక
వేదిక: సెమినార్ హాల్
మహారాణి అదిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళశాల, గద్వాల
తేది: 26 మార్చి,2025, బుధవారం. సమయం: ఉదయం 11 గంటలకు
అధ్యక్షులు : ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి
జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు
ముఖ్యఅతిథి : ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, సుప్రసిద్ధ కవి
పూర్వ ఉపాధ్యక్షులు, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,
ప్రసంగాంశం : అభ్యుదయ కవిత
సభాప్రారంభకులు : డాక్టర్ షేక్ కలందర్ బాషా
ప్రిన్సిపల్, ఎం.పీ.ఎల్.డి. ప్రభుత్వ కళశాల, గద్వాల
విశిష్ట అతిథులు : డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి
ప్రిన్సిపల్, తెలుగుశాఖ అధ్యక్షులు, పీ.జి.సెంటర్, గద్వాల, పీ.యూ.
శ్రీ మేడిచర్ల హరి నాగభూషణం
సహాయ ఆచార్యులు, ఎం.పీ.ఎల్.డి. ప్రభుత్వ కళశాల, గద్వాల
సమావేశ సంధానకర్త : డా॥ మంగళగిరి శ్రీనివాసులు
సహాయ ఆచార్యులు, పి.జి.సెంటర్, గద్వాల
జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక సభ్యులు
అందరికీ మా సాదర స్వాగతం

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు : బేజాడి కుమార్

నల్గొండ, మార్చి 22:విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్, సిద్దేశ్వర్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం, పీడీఎస్‌యూ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 29న భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అందరూ హాజరుకావాలని కోరారు. బీజేపీ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో పీవైఎల్ ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్దులు, పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు పాల్గొన్నారు.

ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు : కలెక్టర్ హనుమంతరావు

యాదగిరగుట్ట, మార్చి22 : ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను హెచ్చరించారు. యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా నాయబ్ తాసీల్దార్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధరణిపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.

రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య

మహబూబ్‌నగర్, మార్చి 22: రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. ఇవాళ పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార జిల్లా కార్యదర్శి వి రజని సూచనల మేరకు రైతు చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై రైతులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో ఉత్తరయ్య మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ అమ్మినా.. నకిలీ ఉత్పత్తులను అందించినా కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిసరాల్లో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలియజేశారు.

ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య, రైతులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో గిరిజన రైతు మృతి.. మెదక్ జిల్లాలో విషాదం

మెదక్, మార్చి 22: అప్పుల బాధతో ఓ గిరిజన రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. కుషన్‌గడ్డ తండాకు చెందిన పాల్యా జీవుల (50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాగు కోసం తన పొలంలో మూడు బోర్లు వేయగా.. నీళ్లు రాక అవన్నీ విఫలమయ్యాయి. దీంతో సాగునీరు సరిపోవడం లేదు.. దీనికితోడు ఎండల కారణంగా పంట మొత్తం ఎండిపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన జీవుల నిన్న (ఈ నెల 21న) ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు.

జీవుల ఇంటికి రాకపోవడంతో అతని కోసం కుటుంబసభ్యులు చుట్టుపక్కల అంతా వెతికారు. కానీ ఎక్కడా ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో రాజీపేట అడవిలో వెతగ్గా.. అక్కడ ఓ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. మృతుడి కుమారుడు హరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న 9వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు మైలారం రాము.

రాజన్న సిరిసిల్ల, మార్చి 22:(నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యంతో మెలగాలని, కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని 9 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు మైలారం రాము అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్షలు పఠిస్తున్న ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని సుభాష్ నగర్ లోని మహమ్మదీ మస్జిద్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాము హాజరయ్యారు.ముందుగా ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇఫ్తార్ విందులో వారితో కలిసి పాల్గొని పండ్లు, ఫలహారాలు తినిపించారు.ఈ సందర్భంగా మైలారం రాము మాట్లాడుతూ..రంజాన్ అంటేనే ఒక నియమ నిష్టలతో కూడుకున్న పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేకి ఇమామ్, అజ్మత్ అలీ, సీనియర్ జర్నలిస్టులో లా యక్ పాషా, అబ్దుల్ మన్నాన్, షేక్ రియాజ్,

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 22:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.

ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్ : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

నల్గొండ, మార్చి 22:ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతారా అని ప్రశ్నించారు.

నారాయణపురం మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో చుక్కనీరు లేకపోవడంతో వరి పంటలు పూర్తిగా ఎండిపోయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

శివన్నగూడెం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి ఇబ్రహీంపట్నం చెరువుని రిజర్వాయర్‌గా చేసి ఆ నీటితో మండలంలోని చెరువులను నింపాలని, లేని పక్షంలో మూసీ జలాలను శుద్ధిచేసి సాగునీరు అందించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నుర్విరాజు గౌడ్, నాయకులు బచ్చనగోని దేవేందర్, దూడల భిక్షం, భాస్కర్ నరసింహ, జక్కర్తి బిక్షం, సుధాకర్ రెడ్డి, బండ మీది కిరణ్, ఎలిజాల శ్రీను పాల్గొన్నారు.

జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల జరిగితే..
దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం : కేటీఆర్

చెన్నై, మార్చి 22: డీలిమిటేషన్ వలన దక్షిణాదికి జరగనున్న నష్టాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతంగా తెలియచెప్పారు. ఇది కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. నిధులు కేంద్రీకృతం కావడంతో పాటు.. ఆర్థిక నియంతృత్వానికి దారి తీస్తుందని.. దక్షిణాది భవిష్యత్తును కాలరాస్తుందని కేటీఆర్ వివరించారు. దేశం ప్రజాస్వామిక దేశమైనా.. భిన్న అస్తిత్వాలు, సంస్కృతులు కలిగిన ఒక సమాఖ్య రాష్ట్ర అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

కేవలం జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల గనుక జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉన్నది అని కేటీఆర్ అన్నారు. మనమందరం భారతీయులం.. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. విభిన్న భాషలు సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశం అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని కేటీఆర్ సూచించారు. చెన్నైలో జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది..

కేసీఆర్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారు. మెజార్టీ నియంతృత్వం మందబలం ఉన్నప్పుడు జరిగే నష్టాలు మా తెలంగాణ ప్రజలకు తెలుసు.. (బిఎతీజీనినిఎ నీట ఎజీతీనీతీతిబిఎ) తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీలో ఉన్న మందబలంతో పాటు సమైక్య రాష్ట్రంలోని మెజార్టీ నాయకత్వం పైన పోరాటం చేసి 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నాము. దీనివల్లనే 14 సంవత్సరాలు పట్టింది అనేక ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటాము. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చింది.. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించుకోవడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచి లెక్క పనిచేస్తుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు..

కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత డిలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. దేశ అభివృద్ధి కోసం పని చేసినందువలన ఈరోజు నష్టం జరుగుతుంది. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు. మందబలం ఉన్నందువలన నియంతృత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తూ? దేశాన్ని వెనక్కి నడుస్తున్న రాష్ట్రాలకి ఈ డిలిమిటేషన్ విధానం లాభం చేకూరుస్తుంది. పరిపాలన ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి కానీ దానివల్లనే తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి..

దేశానికి 36 శాతం జిడిపిలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం మరింతగా పెరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు. కానీ ఈ మధ్యకాలంలో ఈ వివక్ష అన్యాయం మరింత పెరిగింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం..

ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దీన్ని మరింత పెంచేలా డీ లిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్ని ఉత్తరాదికే పరిమితం అవ్వడం ఇందుకు ఒక ఉదాహరణ. బీజేపీ సారథ్యంలోని కేంద్రం ఈ విధంగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం పైన పుండుపైన ఉప్పురుద్దినట్టుగా వ్యవహరిస్తున్నది. ఆదర్శవంతమైన సమైక్య రాష్ట్ర దేశంలో ఒక ప్రాంతం ఇంకో ప్రాంతం పైన ఆధిపత్యం చలాయించే విధంగా ఉండరాదన్నది ప్రజాస్వామ్యస్ఫూర్తి . ఇది కేవలం ఉత్తర దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ప్రాంతాలకు నష్టం జరుగుతున్న అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు.

చరిత్ర మనల్ని క్షమించదు..

వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు ఇచ్చే అంశాన్ని చేము ఏమి వ్యతిరేకించడం లేదు కానీ.. నిధుల కేటాయింపుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. 1971 తర్వాత ఉన్న పార్లమెంటు సీట్లు కేటాయింపు తర్వాత జరిగిన జనాభా నియంత్రణ వలన ఈరోజు దక్షిణాదికి నష్టం జరగడం అన్యాయం. జనాభా నియంత్రణను దేశ అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమైనందువలన వారికి ఈరోజు డీలిమిటేషన్లో లబ్ధి జరగడం ఏ విధంగా కూడా సరైంది కాదు. ఇది దేశాన్ని వెనుక వేసిన వాళ్లకి రివార్డు ఇవ్వడం లాంటిది. దేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోయే 2047 నాటికి సూపర్ పవర్ కావాలి అంటే అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సాహం లభించాలి కానీ శిక్ష కాదు. డిలిమిటేషన్ అనేది ఆర్థిక అభివృద్ధి పరిపాలన అభివృద్ధి వంటి అంశాల పైన జరగాలి కానీ కేవలం పరిపాలన పైన కాదు. ఈ అంశంలో జరుగుతున్న నష్టం పైన మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదు. భవిష్యత్తు తరాలు ఈరోజు మన మౌనాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

రక్తదానం మహోన్నత కార్యం..

-రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం..

-రకదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ...

కరీంనగర్, మార్చి 22: (నేటినిజం ప్రతినిధి) ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతరాజ్జీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలోచనలతో ముందు కొనసాగాల న్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా బాధితులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని , అందుకే రక్తదా నంతో వారికి ప్రాణ బిక్షపెట్టండ న్నారు . దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెళ్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు శ్రీ గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పైసాబజార్, పి బి మనీ ప్రారంభంతో ఆర్థికాభివృద్ధి బలోపేతం



హైదరాబాద్, మార్చి 22: ఆర్థిక ఖాతాల ఏకీకృత బ్యాంకు ఖాతాలు, మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ పోర్ట్‌ఫోలియోలతో సహా అన్ని ఆర్థిక ఖాతాలను ఒకే డాష్‌బోర్డులో చూడగలిగే సౌకర్యం కలదని వ్యక్తిగతమైన, కార్యాచరణలో మార్గదర్శక సూచనలు: బాగా ఆర్థిక నిర్ణయాలు పోర్ట్‌ఫోలియో నిర్వహణ కోసం సులభతరమైన మార్గాలను అందించడంలో దోహదం చేస్తుందని రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్ అన్నారు . టెక్నాలజీ ఆధారిత పెట్టుబడి సలహాలు: ఆధునిక అల్గోరిథమ్స్ డేటా విశ్లేషణ సాయంతో అనుకూలమైన పెట్టుబడి సూచనలను అందిస్తుంది. ఇండియాలో వినియోగదారుల క్రెడిట్ మార్కెట్‌లో ముందున్న పైసాబజార్, పి బి మనీ అనే వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ వేదికను ప్రారంభించినట్లు ప్రకటించింది. వినియోగదారులకు ఆర్థికంగా మెరుగుపరచడానికి సమగ్రమైన అవగాహనలు, సలహాలను అందించడమే ఈ ప్లాట్‌ఫారమ్ లక్ష్యమన్నారు పి బి మనీ వినియోగదారులకు సమగ్ర ఆర్థిక అనుభవాన్ని అందించడానికి పైసాబజార్ యొక్క పెద్ద విభిన్న వినియోగదారుల స్థావరంతో మరింత సంబంధాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టిందని, ఇది ఖాతాల సమీకరణ ఫ్రేమ్‌వర్క్ ద్వారా నిర్మించబడింది,

రైతులు అధైర్య పడొద్దు - ప్రభుత్వం అండగా ఉంటుంది

-అకాల వర్షాలకుపంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా

కరీంనగర్, మార్చి 22: (నేటినిజం ప్రతినిధి) రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొ శ్రీట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని.. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్మూరి బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాదుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయండి

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మార్చి 22:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు దృష్టికి పలు అభివృద్ధి సూచనలు తీసుకెళ్లారు.

మిడ్ మానేరు బోటింగ్ మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో బోటింగ్ మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒకటైన మిడ్ మానేరు,అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

నాంపల్లి గుట్ట,రోప్ వే మరియు పర్యాటక అభివృద్ధి

ప్రముఖ పవిత్ర స్థలమైన నాంపల్లి గుట్టపై రోప్ వే ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రోప్ వే ఏర్పాటుతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలిగే అవకాశం ఉండటంతో పాటు, పర్యాటక అభివృద్ధికి బలమైన ప్రోత్సాహం లభించనుంది.

హరిత హోటల్‌ల పూర్తి మరియు ఆధునికీకరణ

పెండింగ్‌లో ఉన్న హరిత హోటళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన స్థలంలో నడుస్తున్న హరిత హోటల్‌ను ఆధునికీకరించి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనుబంధ దేవాలయాల అభివృద్ధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మరింత అందంగా అభివృద్ధి చేయడంతో పాటు అనుబంధ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా,మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం,సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం,రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,పోతారం లోని శ్రీ లొంగరావేశ్వర స్వామి ఆలయం,నాగారం శ్రీ సీతారామ ఆలయం, మన్నె గూడెం,భీమారంతో పాటు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఇతర గుట్టలపై వెలసిన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మరియు భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నీ త్వరలో అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు..

ఒబెసిటీ సమస్యపై పోరాటం: ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా అవగాహన పెంపు, పరిష్కారాలను స్వీకరించడం

హైదరాబాద్, మార్చి 22: ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ బ్లూ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ బెరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణుమాధవ్ దేశగాని , ఒబెసిటీని కేవలం జీవనశైలికి సంబంధించిన సమస్యగా కాకుండా ఒక దీర్ఘకాలిక వైద్య స్థితిగా గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని, విస్తృతమవుతున్న ఊబకాయ మహమ్మారిపై అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి చర్యలు చేపట్టడానికి ఒక గ్లోబల్ వేదికగా పనిచేస్తుంది. ఊబకాయం వల్ల షుగర్, హృద్రోగ, కీళ్ల వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని డాక్టర్ వేణుమాధవ్ దేశగాని వివరించారు. ఒబెసిటీ ఒక సమగ్ర వ్యాధి:ఇది జన్యు, పర్యావరణ మరియు జీవనశైలికి సంబంధించిన అంశాల ప్రభావంతో ఏర్పడుతుంది. మెటాబాలిక్ డిజార్డర్స్, శరీర కదలికలలో తగ్గుదల , జీవిత కాలం మరియు జీవన ప్రమాణాల తగ్గుదల వంటి అనేక సమస్యలతో ఒబెసిటీ అనుసంధానమై ఉంది. ఆహారం మరియు వ్యాయామం ముఖ్యమైనదైనా, తీవ్రమైన ఒబెసిటీ (ఙఓఎ ౧ 35 ఎఱ/పా) ఉన్న వ్యక్తులు సంప్రదాయ పద్ధతుల ద్వారా స్థిరమైన బరువు తగ్గడల సాధించడంలో సవాళ్లను ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భాల్లో, బెరియాట్రిక్ సర్జరీ వంటి వైద్య పద్ధతులు వినూత్న పరిష్కారాలను అందిస్తాయి.డాక్టర్ దేశగాని వివరిస్తూ, "బేరియాట్రిక్ సర్జరీ తీవ్రమైన ఒబెసిటీ కోసం శాస్త్రీయంగా నిరూపితమైన, సమర్థవంతమైన చికిత్స. ఇది గణనీయమైన బరువు తగ్గుదలకు దోహదపడి , ఒబెసిటీకి సంబంధించిన అనేక సమస్యల నుండి ఉపశమనం లేదా మెరుగుదలను కలిగిస్తుంది" అన్నారు. ప్రాముఖ్యమైన సర్జరీ పద్ధతులు:స్లీవ్ గాస్ట్రెక్టమీ: కడుపు పరిమాణాన్ని తగ్గించడం ద్వారా,ఆకలి తగ్గి బరువు తగ్గేలా హార్మోనల్ మార్పులకు దోహదం చేస్తుంది.గాస్ట్రిక్ బైపాస్: జీర్ణక్రమాన్ని మార్చి, క్యాలరీ శోషణను తగ్గిస్తుంది మరియు ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది.డ్యూడెనల్ స్విచ్: బరువు తగ్గుదల, మెటాబాలిక్ లాభాలను పెంచే కఠినమైన ప్రక్రియ.కేస్ స్టడీ:39 ఏళ్ల మహిళ, ఆమె ఒకప్పుడు 204 కిలోల బరువుతో (ఙఓఎ 68.4) బాధపడిన తమ అనుభవాన్ని పంచుకున్నారు: "నిరంతరం ఒబెసిటీ, కీళ్ల నొప్పి, నిద్రాసాధక శ్వాస సంబంధిత సమస్యలు, అలసటలతో బాధపడ్డాను. ఎన్నో డైట్ ప్రయత్నాలు చేసినా, దీర్ఘకాలిక ఫలితాలు రాలేదు. డాక్టర్ వేణుమాధవ్ దేశగాని ని సంప్రదించిన తరువాత, మిని గాస్ట్రిక్ బైపాస్ సర్జరీని ఎంచుకున్నాను. ఇది నా జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం. ఒక సంవత్సరంలోనే 100 కిలోల బరువు తగ్గాను, నా ఆరోగ్యం చాలా మెరుగుపడింది, మరియు నా ఆత్మవిశ్వాసం పెరిగింది. నా ఈ ప్రయాణం కేవలం బరువు తగ్గుదల కోసం కాకుండా, నా జీవితాన్ని తిరిగి నియంత్రించుకోవడంపై ఉంది.''సామాజిక ముద్రలపై పోరాటం:ఒబెసిటీని వ్యక్తిగత వైఫల్యంగా కాకుండా ఒక క్లిష్టమైన వైద్య సమస్యగా భావించే సమాజ దృక్పథం అవసరం.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.